# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

Oct - 2023 to March - 2024 | For private circulation only | Volume - 8 • Issue - 15





విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుపై సోషల్ ఆడిట్ నివేదిక-2021 ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్‌పర్సన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్ మరియు ఎస్టీ కమీషన్ ఛైర్‌పర్సన్ డా॥ డి.వి.జి.శంకర్‌రావు

## ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం-1989 ను కాపాడుకోవాల్సిన అవసరం పౌర సమాజంపై ఉంది

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మరియు సిటిజన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సంయుక్తంగా వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుపై రూపొందించిన సోషల్ ఆడిట్ నివేదిక-2021 ఆవిష్కరణ రాష్ట్ర సమావేశం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో 2.11.2023న నిర్వహించారు.**

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సోషల్ ఆడిట్ నివేదికను ఇంగ్లీష్ నుండి తెలుగు భాషలోకి అనువదించి ప్రజా ప్రతినిధులకు, సామాజిక కార్యకర్తలకు అందించి జాతీయ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ చట్టం యొక్క అమలు తీరుతెన్నుల గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకొరకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

సిటిజన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జాతీయ ప్రతినిధి ఎడ్విన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ చట్టం సరిగ్గా అమలు జరగడం లేదని, దాదాపు అన్ని రాష్ట్రాలు నిర్లక్ష్య ధోరణి కలిగి వున్నాయని అన్నారు. ఎన్సీఆర్‌బి రిపోర్టు-2021 పరిశీలించినట్లయితే ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటుచేసి వేగవంతమైన విచారణ చేసి దోషులను శిక్షించాల్సిన ప్రభుత్వాలు చూసీ చూడనట్లు ఉండడం వల్లే రోజురోజుకూ దళితులపై నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. దేశంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో దళితులపై నేరాలు, హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నా, అక్కడ ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వాలు చాలా నిర్లక్ష్యంగా ఉన్నాయని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉందని అన్నారు.

రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డా. శంకర్‌రావు మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరుగుతూనే ఉన్నాయని, వాటిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్సీఆర్‌బి నివేదికను పరిశీలించిన తరువాత ఎస్సీ, ఎస్టీలను చైతన్యం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, దేశవ్యాప్తంగా రికార్డు అయిన కేసుల సంఖ్యతో పోల్చితే రికార్డు కాని కేసులు ఇంకా ఎక్కువ ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్సీ,




ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని మనము అందరం సమైక్యంగా కలిసి కాపాడుకోవాలని, ఆ చట్టం మనకు మంచి ఆయుధంగా భావించి, భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ ప్రజలపై నేరాలు జరగకుండా మనమందరం కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతు ఎస్సీ, ఎస్టీ చట్టం అమలు జరగకపోవడానికి ప్రధాన కారణం పోలీసులు, రెవిన్యూ సిబ్బంది, రాజకీయ నాయకులు అని అభిప్రాయపడ్డారు. అంబేడ్కర్ ప్రసాదించిన రిజర్వేషన్‌ల వల్ల ఎమ్మెల్యేలు, మంత్రులు అయినవారు చాలామంది తమ సామాజిక వర్గాన్ని మర్చిపోయి, ఆధిపత్య కులాల ప్రభుత్వాలకు దాసోహం అయ్యి తమ సొంత కులానికి నష్టం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో ఇంకా అంటరానితనం ఉందని అన్నారు.

దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ సిటిజన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రూపొందించిన నివేదికలోని అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి, ప్రభుత్వంతో చర్చించాల్సిన బాధ్యత మన అందరిమీదా ఉందన్నారు. ఈ నివేదికను రాష్ట్ర స్థాయిలో ఎస్సీ, ఎస్టీల కొరకు పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ అందించి అందులోని అంశాల గురించి తెలియజేయాలని సూచించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ చట్టం యొక్క ఆవశ్యకత గురించి, దాని అమలు తీరుతెన్నుల గురించి ప్రజలకు తెలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను పర్యవేక్షించి, ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులను నివారించేలాగ తగు చర్యలు తీసుకునేలా మనము కృషి చేయాలని అన్నారు.

ఆదివాసీ మహాసభ ప్రతినిధి ఐ. సూర్యనారాయణ మాట్లాడూతూ ఎట్రాసిటి కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని, చట్ట ప్రకారం అది వ్యతిరేకం అని అన్నారు. ప్రత్యేక చట్టాలైన పోస్కో (POCSO) కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వరని, కానీ ఎస్సీ, ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. 2016 లో ఈ చట్టంలో చేసిన మార్పుల తర్వాత ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా పని చేయడం లేదని అన్నారు.

కె.వి.పి.ఎస్., రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టం జాతీయ స్థాయిలో డైవర్ట్ అవుతుందని, చట్ట సభల్లో ఈ అంశం గురించి ఎక్కువ చర్చ జరగాలని, అందుకొరకు మనము సమిష్టిగా కృషి చేసి చట్టాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ చట్టం విఫలం అవడంలో ఆధిపత్య కులాలు ఒక కారణం అయితే, పోలీసులు మరో కారణం అని అన్నారు.

డివిఎమ్‌సి, గుంటూరు జిల్లా సభ్యుడు చంద్రానాయక్ మాట్లాడుతూ డివిఎమ్‌సి సభ్యులకు జిల్లా యంత్రాంగం సరైన సమాచారం ఇవ్వడం లేదని, జిల్లా స్థాయి అధికారులు ఎస్సీ, ఎస్టీ చట్టంపై చిన్నచూపు కలిగి ఉండటంతో పాటు, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా వారు సరిగ్గా స్పందించడం లేదని, ప్రతి జిల్లాలో ఇదే పరిస్థితి ఉందని అన్నారు.

మాల మహానాడు, రాష్ట్ర నాయకులు జి. జాన్‌పాల్ మాట్లాడుతూ రాష్ట్రం లోని ఎస్సీ, ఎస్టీ ప్రతినిధులకు ఈ నివేదికను ఇచ్చి వాస్తవ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రధానంగా పోలీసులే ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. బాధితులను స్టేషన్ చుట్టూ తిప్పుకుని, వారి చేతనే కేసు వాపస్ చేసుకునేలా ప్రవర్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై పనిచేస్తున్న ప్రజా సంఘాలను అందరినీ కలుపుకుని సమిష్టిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని అన్నారు.

డివిఎమ్‌సి, గుంటూరు జిల్లా సభ్యుడు బి. సునీల్ కుమార్ మాట్లాడుతూ డివిఎమ్‌సి సభ్యులుగా ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా వారు సరిగ్గా స్పందించడం లేదని అన్నారు. జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం ఉండడం లేదని అన్నారు.

**ఈ సమావేశానికి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల మరియు ప్రకాశం జిల్లాల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు సామాజిక కార్యకర్తలు మొత్తం సుమారు 100 మంది పాల్గొన్నారు.** ■

### జాతీయ నేర పరిశోధన సంస్థ 2021 నివేదిక ప్రకారం

## ఆంధ్రప్రదేశ్‌లో 1989, ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు తీరు - నివేదిక

| | | సూచిక | రాష్ట్ర స్థాయి | | జాతీయ స్థాయి | | స్థానం | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | SC | ST | SC | ST | SC | ST |
| నేరాలు | 1 | నమోదైన మొత్తం నేరాలు | 2,014 | 361 | 50,900 | 8,802 | 7 | 7 |
| | 2 | నేరాల శాతం (%) | 23.8 | 13.7 | 25.3 | 8.4 | 10 | 5 |
| | 3 | హత్యలు | 33 | 15 | 967 | 199 | 10 | 6 |
| | 4 | అట్రాసిటీ అణచివేతలపై వార్షిక అంచనా | 196.97 | 80.00 | 94.73 | 74.37 | 2 | 6 |
| | 5 | మొత్తం అత్యాచారాలు | 135 | 34 | 3,870 | 1,324 | 10 | 9 |
| | 6 | మైనర్ బాలికలపై అత్యాచారాలు | 49 | 10 | 1,285 | 512 | 11 | 9 |
| | 7 | అట్రాసిటీ కేసులఅణచివేతలపై వార్షిక అంచనా – (%) | 2.96 | 23.53 | 2.58 | 1.89 | 6 | 3 |
| | 8 | ఛార్జిషీటింగ్ రేటు (%) | 75.57 | 77.58 | 79.97 | 81.39 | 17 | 16 |
| | 9 | 60 రోజులలోపు ఛార్జిషీట్ చేసిన కేసులు (%) | 64.64 | | 60.62 | | 8 | |
| న్యాయ ప్రక్రియ | 10 | నేరారోపణ రేటు (%) | 5.3 | 5.6 | 36 | 28 | 15 | 9 |
| | 11 | కోర్టు విచారణ పూర్తి అయిన కేసులు (%) | 5.2 | 4.5 | 3.9 | 4.6 | 12 | 10 |
| | 12 | కోర్టుల ద్వారా పరిష్కరించబడిన కేసులు | 372 | 55 | 10,223 | 196 | 9 | 7 |
| | 13 | కోర్టుల్లో పెండింగ్ కేసులు | 6,722 | 1,179 | 254,475 | 1 | 6 | 5 |
| | 14 | పెండింగ్ కేసుల పెరుగుదల (5%) | 126 | 101 | 66 | 406 | – | – |
| | 15 | సంవత్సరానికి okko0 00c0ourtlo sagatuna namodiana కేసులు | | | | 40<br>77 | | |
| | 16 | ప్రభుత్వం ద్వారా అప్పీలు (%) | 30.5 | | 18.38 | | 5 | |
| | 17 | ప్రత్యేక న్యాయస్థానాలు (ESC) | 0.59 | | 3.29 | | 9 | |
| | 18 | ESC కోసం తగినంత ESPP (%) | 1 | | 176 | | 12 | |
| | 19 | ప్రత్యేక న్యాయస్థానాలు (DSC) | 100 | | 82.39 | | 7 | |
| | 20 | DSC కోసం తగినంత SPP(ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్) (%) | 13<br>100 | | 487<br>75.98 | | 12<br>1 | |
| అందించిన సహాయం | 21 | 7 రోజుల్లో ఉపశమనం (%) | 13.8 | | 10.93 | | 14 | |
| | 22 | సహాయ బాధితులు | 3296 | | 84743 | | 5 | |
| | 23 | IMR (DAF)– డా.అంబేద్కర్ ఫౌండేషన్ ) – (2017–2021) | 2667 Cr | | 734.41 Cr | | 12 | |
| | 24 | IMR (డాF– డా.అంబేద్కర్ ఫౌండేషన్)– 2021 | 6.10 Cr | | 169.67 Cr | | 12 | |
| | 25 | పునరావాసం (2017–2021) | 945 బాధితులు | | 27724 బాధితులు | | 12 | |
| | 26 | పునరావాసం–2021 | 224 బాధితులు | | 6445 బాధితులు | | 13 | |
| | 27 | TAME (ప్రయాణ భత్యం మరియు నిర్వహణ ఖర్చులు) (%) | 1.64 | | 62.12 | | 11 | |
| పర్యవేక్షణ వ్యవస్థ | 28 | SVMC (రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ) – 1995 – 2021(%) | 7.55 | | 8.35 | | 15 | |
| | 29 | SVMC (రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ) – 2014 – 2021 (%) | 6.67 | | 8.35 | | 15 | |
| | 30 | SVMC (రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ | 50 | | 13.9 | | 1 | |
| | 31 | మానిటరింగ్ కమిటీ) (%) | 31 | | 50.33 | | 16 | |
| | 32 | DVMC (జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ)(%) | 3 | | 5.3 | | 11 | |
| | 33 | SdVMC (సబ్ డివిజినల్ విజిలెన్స్ అండ్ | N | | 20 | | 36 | |
| | 34 | మానిటరింగ్ కమిటీ) (%) కాలానుగునంగా ఇచ్చే నివేదికలు జవాబుదారీతనం | N | | 4 | | 36 | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| విధాన మార్పులు | 35 | కంటింజెన్సి ప్రణాళిక | N | 4 | 36 |
| | 36 | తగిన స్థాయి నోడల్ అధికారి నియామకం | N | 16 | 36 |
| | 37 | రక్షణ సెల్‌కు తెలియజేయడం | Y | 28 | 1 |
| | 38 | తగిన స్థాయి PC అధికారి నియామకం | Y | 22 | 1 |
| | 39 | నిర్వహించిన సర్వేలు | N | 5 | 36 |
| | 40 | అట్రాసిటీలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించటం | 46 areas in 5 Districts | 13 | 1 |
| | 41 | ప్రత్యేక అధికారులు (ర్యాంక్) నియామకం | Y | 24 | 1 |
| | 42 | ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు | N | 6 | 36 |
| | 43 | mottham నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలు | 1575 | 7217 | 1 |
| | 44 | అధికారులు ku నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలు | 9107 | 92220 | 2 |
| | 45 | ఇతరులు ku నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలు | 0 | 215876 | 36 |
| | 46 | ప్రధానం చేసిన అవార్డులు | N | 2 | 36 |

★★ ESPP – ప్రత్యేకంగా నియమించబడ్డ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ★★ IMR – అట్రాసిటీ జరిగిన వెంటనే భాదితులకు అందించే ఆర్థిక సహాయం
★★ SPP – ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ★★ DAF – డా. అంబేద్కర్ ఫౌండేషన్ ★★ PC – రక్షణ సెల్




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలో ఏర్పాటుచేసిన "సఫాయి కర్మచారుల అభివృద్ధి-సంక్షేమం" పై ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొని ప్రసంగిస్తున్న డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్



పంచాయితిరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరి బి.రాజశేఖర్, ఐ.ఎ.ఎస్., స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ గంధం చంద్రుడు, ఐఎఎస్, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్ గార్లతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో సఫాయి కర్మచారుల సంక్షేమం కొరకు పనిచేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు.

# దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా సమావేశములు

స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా దేశంలో పేదరికం, నిరుద్యోగిత, సామాజిక వెనుకబాటుతనం మొదలైన అంశాలు దళిత గిరిజనుల జీవితంలో మాయని మచ్చగానే ఉన్నాయి. ప్రభుత్వాలు దళిత ఆదివాసీల సంక్షేమం కొరకు లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని చెబుతున్నా ఆయా వర్గాల్లో అభివృద్ధి మాత్రం అనుకున్న స్థాయిలో లేదు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2013లో తీసుకువచ్చిన ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికా చట్టం దళిత ఆదివాసీల బ్రతుకులు మార్చుతుందని భావించినప్పటికీ ఆ చట్టము అమలు చేయడానికి ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలు కేవలం పేపర్లకే పరిమితమై, ఆచరణ రూపం దాల్చడం లేదు. ఈ అంశాలను పరిశీలించిన దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహించడంతో పాటు సంబంధిత అధికారులను సంప్రదించి ఈ చట్టం సక్రమంగా అమలుజరిగేలా కృషి చేస్తుంది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటురు, ప్రకాశం, ఎన్టీఆర్, ఏలూరు మరియు బాపట్ల జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికా చట్టం యొక్క లక్ష్యాన్ని గ్రామీణ స్థాయి వరకు ప్రజలకు తెలియచేయడానికి మరియు ప్రభుత్వ శాఖలకు వినతిపత్రాలు ఇస్తూ చట్టం సక్రమంగా అమలు జరుగుటకు తగు ప్రయత్నం చేస్తుంది.



**గుంటూరు జిల్లా, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్** సమావేశం గుంటూరులోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ భవన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర దళిత గిరిజన బడ్జెట్ కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ మరియు మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సరిపోవని, నిపుణులైన వారి సూచనలు, సలహాలు తీసుకొని కొన్ని ప్రత్యేక పథకాలను రూపొందించాలని అన్నారు. గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ వాటిని సక్రమంగా ఖర్చు చేసి దళిత, ఆదివాసీల అభివృద్ధిని సాధించలేకపోయారని అన్నారు.

జిల్లా అధ్యక్షులు చంద్రా నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదవారు, నిరుద్యోగులు పెరిగిపోతున్నారని, ప్రభుత్వాలు ఉప ప్రణాళికా నిధుల్ని సక్రమంగా ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. రమణమూర్తి మాట్లాడుతూ, 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ ఉప ప్రణాళికలో 20,000 కోట్లు, ఎస్టీ ఉప ప్రణాళికలో 6000 కోట్లు కేటాయించినప్పటికీ, ప్రభుత్వం వాటిని ఖర్చు చేయలేకపోయిందని అన్నారు. కేటాయించిన డబ్బులను సక్రమంగా ఖర్చు చేసి ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కొరకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డా. చుక్కా నాగభూషణం మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విద్యను అందించి, భవిష్యత్‌లో ఉన్నతంగా స్థిరపడేలా ప్రభుత్వాలు ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశానికి రీజనల్ కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు ఉన్నతంగా స్థిరపడేలా ప్రభుత్వాలు ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందనిఅన్నారు. ఈ సమావేశానికి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత, సిటీ కోఆర్డినేటర్లు రవితేజ, రమేష్, ఏరియా కోఆర్డినేటర్ రాజశేఖర్, నిర్మల పాల్గొన్నారు.



**పల్నాడు జిల్లా, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ నరసరావుపేట**లోని ఎన్జీవో హోంలో నిర్వహించిన సమావేశానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ కాకాని సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలు ఇంకా సమాజంలో చిన్న చూపుకు గురవుతున్నారని, వారు ఆర్థికంగా ఎదిగినప్పుడు సమాజంలో అంతరాలు తొలగిపోతాయని కానీ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వాలే తగు ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని డివిఎమ్‌సి సభ్యులు, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ సభ్యులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఒంగోలు** లోని ప్రెస్ క్లబ్ నందు జరిగిన సమావేశానికి జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు మరియు వివిధ ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బడ్జెట్‌వాచ్ కన్వీనర్ దేవకుమార్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలు సమిష్టిగా తమ హక్కులను పొందాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అందరూ పొంది అభివృద్ధి చెందాలని అన్నారు.




లిబరేషన్ కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి బుద్ధ కోటి మాట్లాడుతూ, సమాజంలో ఎస్సీ, ఎస్టీలు ఇంకా అభివృద్ధి చెందకపోవడానికి కారణం ప్రభుత్వాలే అని, ఎస్సీ, ఎస్టీ చట్టం ఉన్నప్పటికీ 41ఎ సిఆర్‌పిసి కింద స్టేషన్ బెయిల్ ఇవ్వడం వల్ల ప్రభుత్వాలే చాలా తెలివిగా ఎస్సీ, ఎస్టీ చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యాన్ని నీరుగారుస్తున్నాయని అన్నారు.

**ఏలూరు జిల్లా, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్** విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర దళిత గిరిజన బడ్జెట్ కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టంపై అందరూ అవగాహన చేసుకుని దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశానికి జిల్లా లోని వివిధ సంఘాల నాయకులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికా చట్టం పై తమ అభిప్రాయాలను వ్యక్తపరచారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ సింగవరపు జ్యోతి, డిబిఆర్‌సి సిబ్బంది గోసాల ఝాన్సీరాణి, బలే సురేష్, డివిఎమ్‌సి సభ్యులు పాల్గొన్నారు.



**బాపట్ల జిల్లా, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్** విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర బడ్జెట్ వాచ్ కోఆర్డినేటర్ డా. రమణమూర్తి పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని చెబుతున్న ప్రభుత్వాలు వారి సంక్షేమం కొరకు నిజాయితీగా పని చేయడం లేదని, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా ఇంకా దళిత ఆదివాసీలు పేదవారుగానే ఉన్నారని, అందుకు కారణం ప్రభుత్వాలకు దళిత ఆదివాసీలంటే చిన్నచూపూ కారణం అన్నారు. దళిత మహాసభ సభ్యురాలు బేబీ మాట్లాడుతూ, సమాజంలో అంటరానితనం, వివక్షత, తమ రూపాన్ని మార్చుకొని ఇప్పటికీ మనమీద ప్రదర్శిస్తున్నాయని, వాటిని ఎదుర్కోవాలంటే ప్రతి దళిత ఆదివాసీ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. బాబాసాహెబ్ అందించిన హక్కులను పొంది తద్వారా ముందుకు సాగాలని అన్నారు.

దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ గత 7 సంవత్సరాలుగా



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

ఎస్సీ, ఎస్టీల ఉప ప్రణాళిక మీద నిరంతరం పని చేస్తూ, అన్ని జిల్లాల్లో అడ్వకసీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ వాటి పరిష్కారం కొరకు పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశానికి దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు మరియు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ జిల్లా, దళిత గిరిజన బడ్జెట్ వాచ్** సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించగా ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్, కోఆర్డినేటర్ డా. రమణమూర్తి, జిల్లా కన్వీనర్ రమాదేవి మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల మరియు ప్రకాశం జిల్లాల్లో నిర్వహించిన బడ్జెట్ వాచ్ జిల్లా సమావేశాల్లో జిల్లా ప్రతినిధులు, పౌర సమాజ నాయకులు మొదలైనవారు పాల్గొని ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికను సమర్థవంతంగా ప్రభుత్వాలు అమలు పరిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందుకు అందరం సమిష్టిగా కలిసి పనిచేయాలని, పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను తెలియజేశారు.** ▪

## పిఎమ్ఎఫ్ఎమ్ఇ ద్వారా బేకరీ పరిశ్రమ స్థాపనకు తోడ్పాటు అందించిన డిబిఆర్‌సి — సక్సెస్ స్టోరీ



డిబిఆర్‌సి సహకారంతో ప్రారంభించిన బేకరీ పరిశ్రమలో గోగుల సాయమ్మ

**మాది** ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం దారంవారిపాలెం, నేను ప్రతి రోజూ కూలిపనికి వెళ్ళి జీవనం సాగిస్తూ ఉండేదాన్ని, చాలీచాలని కూలీ డబ్బులతో కుటుంబ పోషణ చాలా కష్టంగా ఉండేది. ఎవరిని అప్పు అడిగినా సహాయం చేయడానికి ముందుకు రాక చాలా ఇబ్బంది పడుతూ కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్న నేను ఒంగోలు, దర్శి ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాలలో స్వయంగా పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలుసుకున్నాను. ఇవి నాకు ఉపయోగపడతాయో లేదోనన్న సందిగ్ధంలో రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు గారిని కలిసి నాకున్న ఆసక్తి, కుటుంబ పురిస్థితుల గురించి వివరించి, నాకు బేకరీ నిర్వహించాలన్న ఆసక్తిని వ్యక్తపరచాను. అనంతరం అందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించి సంబంధిత ప్రభుత్వ అధికారులు, బ్యాంకు వాళ్ళని సంప్రదించి ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం ద్వారా రూ. 10,80,000/–లు, వైఎస్సార్ క్రాంతిపథం ఉన్నతి పథకం ద్వారా రూ. 3,00,000/– లతో మొత్తం రూ. 13,80,000/– లు నాకు మంజూరు అయ్యేలా చేశారు. ఇప్పుడు నేను ఎవరిమీదా ఆధారపడకుండా నా కాళ్ళమీద నేను ఆధారపడి స్వంతంగా వ్యాపారం చేసుకుంటున్నాను.

గతంలో నేను పనికి వెళ్లితే 200 లేదా 250 లు మాత్రమే వచ్చేవి. కానీ ఇప్పుడు సరాసరి రోజుకి 1500 నుండి 2000 రూపాయలు వరకు సంపాదిస్తున్నాను. నాకు ఈ మహాద్భుత అవకాశాన్ని వినియోగించుకోవడానికి మార్గనిర్దేశం చేసిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారికి నేను మా కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటాము. ▪

– గోగుల సాయమ్మ

# దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో 2024 రూపకల్పన మరియు ఆవిష్కరణ

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కొరకు పాటుపడుతూ, నిరంతరం వారి సంక్షేమం కోసం పనిచేస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు అయినప్పటికీ ఎస్సీ, ఎస్టీలు నిరుపేదలుగా ఉంటూ సమాజంలో పేదవారు గానే ఉన్నారు. వారి అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు రూపొందిస్తున్నప్పటికీ ఎస్సీ, ఎస్టీలకు అవి పూర్తిగా అందడం లేదు.

ఈ అంశాలపై దృష్టి పెట్టిన దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీలు అన్ని జిల్లా కేంద్రాల్లో సంఘ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు మొదలైన వారితో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న దళిత ఆదివాసీల అభివృద్ధి కొరకు అవసరమైన అంశాలను రూపొందించాలని జిల్లా సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ గారు మరియు జిల్లా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు స్వచ్ఛంధంగా పాల్గొని విలువైన తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అక్టోబర్ 2023లో ఈ జిల్లా సమావేశాల్ని ఏర్పాటుచేయగా, డిసెంబర్ 2023న రాష్ట్ర సమావేశం ఏర్పాటు చేశారు.









## జిల్లా స్థాయి సమావేశములు






వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2024 రూపకల్పనకై డిబిఆర్‌సి ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ప్రసంగిస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, సెంటర్ ఫర్ ది అంబేద్కర్ స్టడీస్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.వై రత్నం. వేదికపై బొలిమెర ఆనంద్‌కుమార్, అల్లడి దేవకుమార్, కొరివి వినయ్‌కుమార్ తదితరులు.

Budget watch

# ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాంగం ప్రకారం చట్టం రూపంలో పథకాలు రూపొందించాలి.

– కె.వై. రత్నం, ప్రొఫెసర్, హెచ్.సి.యు, హైదరాబాద్

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు రాజ్యాంగం ప్రకారం రూపొందించాలి అని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గుంటూరు లోని రెవిన్యూ భవన్‌లో నిర్వహించిన దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2024 రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ కె.వై. రత్నం అభిప్రాయపడ్డారు.**

ఏడు దశాబ్దాల భారత దేశంలో ఎస్సీ, ఎస్టీలు ఇంకా పేదరికంలో ఉన్నారు అంటే ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు వారికి చేరకపోవడం ఒక కారణం అయితే, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు చట్టబద్ధత లేకపోవడం మరో కారణం. దేశంలో పేదరికం పోవాలంటే వారికి అవసరమైన పథకాలను ప్రభుత్వాలు రూపొందించాలని అన్నారు. పేదరికం వల్ల ఎస్సీ, ఎస్టీల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, కనీస విద్యను కూడా పొందలేక చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని, కనీస వైద్య సదుపాయాల్ని కూడా పొందలేక అర్ధాంతరంగా జీవితాలను, ప్రాణాలను కోల్పోతున్నారని, రైతులకు అవసరమైన సదుపాయాలు కూడా అందటం లేదని అభిప్రాయపడ్డారు.

దళిత ఆదివాసీల కోసం ఒక మ్యానిఫెస్టో ఉండాలని అందులోని అంశాలను ప్రముఖ రాజకీయ పార్టీలకు చేరవేసి వాటిని పొందడం కోసం డిబిఆర్‌సి చేస్తున్న ప్రయత్నం చాలా గొప్ప విషయం. అయితే, మ్యానిఫెస్టోను ఎలా అర్థం చేసుకోవాలి? అనేది ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. నేడు రాజకీయ పార్టీలు వాళ్ళ మ్యానిఫెస్టోలో దళిత ఆదివాసీల కొరకు కొన్ని పథకాలను రూపొందించినప్పటికీ అవి ఆ ప్రభుత్వం ఉన్నంత కాలం మాత్రమే ఉంటాయి. కానీ ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందాలంటే భారత రాజ్యాంగం ప్రకారం చట్టం రూపంలో నిర్మించే పథకాలు కావాలి. ప్రస్తుత రాజకీయ పార్టీలు రూపొందించే పథకాలు దళిత ఆదివాసీల అభివృద్ధికి సహకరించవు. దేశ, విదేశాల్లో ఉంటున్న మేధావులతో మన దేశపు రాజకీయ పార్టీల ప్రతినిధులు సంప్రదించి మ్యానిఫెస్టోను రూపొందించేవారు



వాటిని మన దేశపు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటికి అనుగుణంగా మ్యానిఫెస్టోలను రాజకీయ పార్టీలు తయారు చేసేవి. అవి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అనుకున్నంత మేర సహాయపడలేదు. కాబట్టి మనకు ఏమి కావాలో మనమే నిర్ణయించి వాటి సాధన కొరకు ప్రత్యామ్నాయ మ్యానిఫెస్టో మనకు కావాలి.

## మ్యానిఫెస్టో ప్రాముఖ్యత

ప్రపంచంలోని దేశాలు మ్యానిఫెస్టోలను తయారుచెయ్యాలంటే అందులో వాడే ప్రతి పదాన్ని చాలా క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. కానీ మన దేశంలో చాలా మందికి మ్యానిఫెస్టో అంటే ఏంటి? దాని ముఖ్య ఉద్దేశ్యం ఏంటి, అనేది చాలా మందికి తెలియదు. ప్రస్తుత ప్రభుత్వాలు ఇప్పుడు మధ్యాహ్న భోజన పథకం ఇస్తుంటే అదే గొప్ప అనుకుంటున్నారు. కానీ 1920 లోనే పెరియార్ గారు ఉచిత భోజనం విద్యార్థినులకు అందించారు. మధ్యాహ్న భోజన పథకం ఉండాలని భారత రాజ్యాంగంలో ఉంది. అది అందించడం ప్రభుత్వాల బాధ్యత, ఎందుకంటే చట్టం ద్వారా ప్రజలకు ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. కానీ సంక్షేమ పథకాలు తాత్కాలికమైనవి. అంటే రాజకీయ పార్టీలు రాజ్యాంగబద్ధంగా మ్యానిఫెస్టోలను రూపొందించాలి కానీ తమ రాజకీయ పార్టీల దృక్పథంలో కాదు. దళిత ఆదివాసీలకు రాజకీయ పార్టీల నుండి కావల్సింది ప్రామిస్‌లు కాదు, పాలసీలు కావాలి. చట్టబద్ధమైన పాలసీలు కావాలి కానీ తాత్కాలికమైన వాగ్దానాలు వద్దు. మనకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఉన్నాయి. చాలా మందికి తెలియక అవి టెంపరరీ రిజర్వేషన్లుకు కాల పరిమితి ఉందని భ్రమపడుతూ ఉంటారు. అది తప్పు. మనకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు 3 రకాలుగా చెప్పారు. అవి విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు, మొదటి రెండు శాశ్వత రిజర్వేషన్లు. మూడవది తాత్కాలికమైనది. ఈ విషయాన్ని రాజకీయ పార్టీలు పరిగణనలోకి తీసుకోకుండా వాళ్ళ మ్యానిఫెస్టోలోని అంశాలను పాలసీలుగా చెబుతున్నారు. అది సమంజసం కాదు. 1991 తరువాత రాజకీయ పార్టీల దురాలోచన వల్ల రిజర్వేషన్లు నిర్వీర్యం అయ్యాయి. మనకు కూడు, గుడ్డ, గూడు, ఉపాధి అనేది ఖచ్చితంగా కావాలి కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకొని పార్టీలు మ్యానిఫెస్టోలు రూపొందించాలి.

## వ్యవసాయం మరియు నీటి పారుదల

2014 లో రాష్ట్రం తెలంగాణ మరియు ఆంధ్రాగా విడిపోయిన తరువాత ఆంధ్రలో 13 జిల్లాలుగా ఉన్నాయి, కానీ ఇప్పుడు 26 జిల్లాలుగా 175 నియోజకవర్గాలు, 25 పార్లమెంట్ స్థానాల ు ఉన్నాయి. అయితే ఎస్సీ, ఎస్టీలు స్థితిగతులు ఈ జిల్లాల్లో ఎలా ఉన్నాయి అనేది మనము చూడాలి. ఆంధ్ర 3 భాగాలుగా విభజించినప్పుడు కోస్తా ఆంధ్రా బాగా అభివృద్ధి చెందినదిగా మనము చూడవచ్చు. మిగిలిన రెండు ప్రాంతాలు సరిగా అభివృద్ధి చెందలేదు. ఈ రాష్ట్రంలో డ్యాములు కట్టి వ్యవసాయానికి తోడ్పాటు అందించిన సర్ ఆర్థర్ కాటన్ చనిపోయిన తరువాత అతని కూతురు సుమారు 350 పేజీల కాటన్ బయోగ్రఫీ రాసింది. అది చదివితే మనకు తెలియని వాస్తవాలు, అర్థం చేసుకోలేని అంశాలు ఉన్నాయి. కృష్ణ, గోదావరి మరియు గుంటూరు జిల్లాలు ఆనకట్టలు కట్టక ముందు కట్టిన తరువాత పరిస్థితులు మనకు తెలుస్తాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన నాయకులు ఎన్ని ఆనకట్టలు కట్టారు? ఆనకట్టలు కట్టిన ఇంజనీర్లు ఎవరు, వాళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? ఆనకట్టలు దగ్గర మొత్తం భూమి ఎంత, ఉన్న నీరు ఎంత, దళితులకు ఉన్న భూమి ఎంత, ఎంత నీరు ఆనకట్ట ద్వారా దళిత



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

ఆదివాసీలు పొందుతున్నారు? సాగు భూమిలో దళితుల వాటా ఎంత? ఈ అంశాలను అర్ధం చేసుకోలేనంత కాలం మనం ఏమీ సాధించలేము. 1960లో హరిత విప్లవం ద్వారా భూస్వాములు ప్రభుత్వం ద్వారా ఉచిత కరెంట్, నీరు, రసాయనిక ఎరువులు, సబ్సిడీలో పొంది వారు అభివృద్ధి చెందారే కానీ వెనుకబడిన తెలంగాణా, రాయలసీమకు సహాయపడలేదు. సంపాదించిన డబ్బుతో రైసు మిల్లులు, సినిమా హాళ్ళు నిర్మించుకున్నారే కానీ, మిగిలిన ప్రాంత పేద ప్రజల ఆకలి తీర్చలేదు. ఇవన్నీ దళిత ఆదివాసీలకు అర్ధం కాకుండా ఉండాలంటే వారికి కూడా ఏదో ఒకటి చేస్తున్నట్లు నమ్మించి, వ్యవసాయానికి ఉపయోగపడని భూమిని ఇచ్చి అది సాగుచెయ్యడం కష్టంతో కూడుకున్న పని కాబట్టి దళితులకు వ్యవసాయం చెయ్యడం రాదని ప్రచారం చేశారు. కానీ దేశంలో 80 శాతం పైగా దళిత ఆదివాసీలు వ్యవసాయ కూలీలు గానే ఉన్నారు. హరిత విప్లవం ద్వారా పేదవారికి కడుపునిండా అన్నం పెట్టమంటే, భూస్వాములు తమ స్వార్ధపూరిత ఆలోచనలతో సంపాదించిన డబ్బుతో సినిమా రంగంలోకి వెళ్ళి వేల కోట్లు సంపాదించారే గానీ పేదవారికి సహాయపడలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజక్టు ద్వారా సంపదను పేదలకు పంచాలి. ఆదివాసీలకు పునరావాసం కల్పించాలి. అంబేద్కర్ చెప్పినట్లు సంపద ప్రతి ఒక్కరికీ అందితేనే పేదరికం పోతుంది, అభివృద్ధి సాధ్యపడుతుంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ పార్టీలు మ్యానిఫెస్టోను రూపొందించాలని ప్రొఫెసర్ రత్నం అన్నారు. హరిత విప్లవం ద్వారా ప్రభుత్వం అందించిన అన్ని సదుపాయాలను పొందిన భూస్వాములు ఒక్క పైసా ట్యాక్స్ కట్టలేదు. కానీ చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీలు ట్యాక్సు కట్టి ఈ దేశ సంపదలో అభివృద్ధిలో భాగం అయ్యారు. ఈ రెండు అంశాలను పోల్చి చూస్తే ఇంకా 100 సంవత్సరాలు రిజర్వేషన్లు పొందినా కూడా ఎస్సీ, ఎస్టీలు కట్టిన పన్నుల ప్రతిఫలం మిగిలే ఉంటుంది. ఇది ఆర్ధిక నిపుణులకు మాత్రమే అర్ధం అవుతుంది. కానీ సాధారణ ప్రజలకు అర్ధం కాదు. బాబాసాహెబ్ చెప్పినట్లు ప్రతి వ్యవసాయ కూలీకి ఇన్స్యూరెన్సు ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు.

## పరిశ్రమలు-దళిత ఆదివాసీలు

ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కొరకు, వారి అభివృద్ధి కొరకు పని చెయ్యాలి. కానీ అందరి కోసం కాకుండా కొందరి కోసమే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. ఉదాహరణకు MSME పథకం చూసుకుంటే, పెద్దపెద్ద సంస్థల స్థాపనకు ప్రభుత్వాలు లోన్లు ఇస్తాయి. ఆ మొత్తం వేల కోట్లలో ఉంటుంది, ఇవి ప్రధానంగా ఆధిపత్య కులాలవారే చేస్తుంటారు. కానీ ఎస్సీ, ఎస్టీల కులాల వారు చిన్న చిన్న ఇస్త్రరాకులు, కుట్టు మిషన్ల యూనిట్లు మాత్రమే చేసుకునేలా మానసికంగా తయారుచేశారు. అంటే ఆధిపత్య కులాలవారు పెద్దపెద్ద పరిశ్రమలు ఏర్పాటుచేసుకునేలా, ఎస్సీ, ఎస్టీ ప్రజలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలు చేసుకునేలా చెబుతూ రెండింటినీ ఒకేలాగా చూపుతున్నారు. సెజ్‌ల పేరుతో వేల కోట్లు విలువైన భూమిని దళిత ఆదివాసీల దగ్గర పొంది ఆ భూమి పై 100 రెట్లు అధిక ఆదాయం పొందుతున్నారు అని కొన్ని భారత ప్రభుత్వం రూపొందించిన రిపోర్టులను విశదీకరించారు.

## విద్య

భారత దేశంలో ప్రస్తుతం లిటరసీ రేటు 77.7% గా ఉంటే దళిత ఆదివాసీల లిటరసీ (64.47% ఎస్సీ, 48.5% ఎస్టీ) ఆదివాసీ కులాలతో పోల్చితే చాలా తక్కువ. ఆంగ్లేయులు ఈ దేశాన్ని పాలించినప్పుడు అందించిన విద్య వల్ల చదువుకున్న ఆధిపత్య కులాలు, తరువాత కాలంలో వారి కులానికి సంబంధించిన వారి కొరకు విద్యా సంస్థలను స్థాపించి, కార్పొరేట్ విద్యా వ్యవస్థలను స్థాపించి, ప్రభుత్వ విద్యా సంస్థలు అభివృద్ధికి దూరం అయ్యేలా చేశారు. ప్రధానంగా ప్రభుత్వ సంస్థలలో ఎస్సీ, ఎస్టీల పిల్లలు చదువుకుంటారు, చాలా తక్కువ మందే కార్పొరేట్ సంస్థల్లో చదువుకుంటారు. ప్రస్తుతం సమాజంలో కార్పొరేట్ సంస్థలకు ఉన్న ప్రాముఖ్యత ప్రభుత్వ సంస్థలకు లేదు.ప్రభుత్వ అంశముగా దీనికి ఆధిపత్య కులాలవారు స్థాపించిన కార్పొరేట్ విద్యా విధానం ప్రధాన కారణం. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎస్సీ, ఎస్టీలు ఉన్నతంగా స్థిరపడడం చూసిన కొంతమంది ఆధిపత్య కులాల వారు స్థాపించిన కళాశాలల్లో కేవలం ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ కోర్సుల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. దళిత ఆదివాసీలు ఆ స్థాయి ఫీజులు చెల్లించలేక, పోటీ పడలేక, ఏ ఉపాధి లేక సామాజికంగా నష్టపోతూ గ్రామాల్లో నిరుద్యోగులుగానే ఉన్నారన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉప-ప్రణాళిక

ఎంతో కష్టపడి సాధించిన ఎస్సీ, ఎస్టీ ఉప-ప్రణాళికను ప్రభుత్వాలు దాని ప్రాధమిక లక్ష్యం ను మరచిపోయి, సక్రమముగా అమలుపరచడం లేదు. దీని ప్రధాన ఉద్దేశ్యం ఎస్సీ, ఎస్టీలను సమాజంలో ఇతర కులాల వారితో సమానంగా సామాజికంగా

ఆర్థికంగా ఎదిగేలా చెయ్యడం. కానీ చట్టాన్ని అమలు చెయ్యాల్సిన ప్రభుత్వాలు ఆ చట్టంను సరిగ్గా అమలు చెయ్యడం లేదు. కొంతమంది ఈర్ష్యతో ఎస్సీ, ఎస్టీలకు ఎందుకు ఇన్ని వేల కోట్లు కేటాయిస్తున్నారని అడుగుతూ ఉంటారని, కానీ ప్రాజక్టులకు, రహదారులకు, పెద్దపెద్ద కారిడార్లకు కేటాయించే బడ్జెట్‌వల్ల ఎవరు ప్రయోజనం పొందుతున్నారు. వీటి గురించి ఎవరూ మాట్లడరు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే బడ్జెట్ ఇతర బడ్జెట్‌తో పోల్చుకుంటే చాలా చిన్నదిగా మనము చూడవచ్చు.

హెల్త్ గురించి మాట్లాడుతూ, 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో అందరికీ మరుగుదొడ్లు కట్టించామని చెబుతారు. కానీ రాజ్యాంగంలో ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనాన్ని నిర్మూలించాలి కానీ, ఒక్క గ్రామంలో అయినా అంటరానితనాన్ని రూపుమాపారా అనేది మనము ఆలోచించాలి.

ఏ రాజకీయ పార్టీ అయినా మ్యానిఫెస్టో రూపొందించేటప్పుడు భారత రాజ్యాంగాన్ని దృష్టిలో పెట్టుకుని తాత్కాలిక పథకాలు కాకుండా శాశ్వతమైన చట్టబద్ధమైన పథకాలను రూపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.

**డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్** ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో రాష్ట్రంలో సుమారు 25 శాతం జనాభా గలిగిన దళిత ఆదివాసీల ఎజెండాకు ప్రాధాన్యత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మ్యానిఫెస్టో



రూపకల్పనకు పూనుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా 7 జిల్లాల్లో దళిత ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికోసం కషి చేస్తున్న వివిధ సంఘాల/సంస్థల ప్రతినిధులతో జిల్లా స్థాయి సదస్సులు నిర్వహించామని, అదేవిధంగా 40 గ్రామాల్లో నిపుణుల ఆధ్వర్యంలో పిఆర్ఎ నిర్వహించి దళిత ఆదివాసీల ప్రాధాన్యతను తెలుసుకున్నామని వివరించారు. సుమారు 400 సంస్థలకు చెందిన 1000 మంది నుండి వచ్చిన సూచనలు, సలహాలతోటి ఈ దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2024 ముసాయిదాను రూపొందించామని, దీనిపై మరింత విపులంగా చర్చించి తుదిరూపం తీసుకునిరావడంలో భాగంగా ఈ రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



**దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు వినయ్‌కుమార్** మాట్లాడుతూ, అత్యాచారాలకు వ్యతిరేకంగా మాట్లాడిన దళిత గిరిజనులు ఈ మ్యానిఫెస్టోపై మాట్లాడగలిగే స్థాయికి రావడం సంతోషకరమన్నారు. ప్లానింగ్ కమిషన్ రద్దు చేసిన తర్వాత దళిత గిరిజనుల అభివృద్ధికి దిశానిర్దేశం కరువైందని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకీ కుల వివక్షత పెరిగిపోతోందని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు దాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని, అందువల్ల, ఇతర కులాల వారికి భయం లేకుండా పోవడం వల్ల దళిత ఆదివాసీలను చులకనగా చూస్తూ, కులం పేరుతో అవమానిస్తున్నారని, దాని నిర్మూలన కొరకు ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు.



**చేంజ్ అలయేన్స్ సిఇఒ., బొలిమెర ఆనంద్‌కుమార్** మాట్లాడుతూ, పేదరికం, నిరక్షరాస్యత, అంటరానితనం మొదలైన అంశాలు వల్ల ఎస్సీ, ఎస్టీ కులాల వారు సామాజికంగా, మానసికంగా బాధపడుతున్నారని, వారికి అవసరమైన కనీస పోషణ కూడా అందడంలేదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు దళిత ఆదివాసీల సంక్షేమం కొరకు కనీస అవసరాలైన పౌష్టికాహారం, మంచి బట్టలు, స్థిర నివాసం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎస్సీ, ఎస్టీలు పేదరికం నుండి బయటపడాలంటే వారికి ప్రత్యేకమైన సంక్షేమ పథకాలను అందించాలని అన్నారు.



**నేషనల్ డిఎన్‌టి ఫ్రంట్ మల్లి సుబ్బారావు** డిఎన్‌టిల గురించి మాట్లాడుతూ స్వతంత్రం రాకముందు నుండి నేటి వరకు సంచార జాతులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, వారిని కనీసం మనుషులుగా కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ వారు కనీస అవసరాలు పొందలేకపోతున్నారని, వారికి గుర్తింపు కార్డులు కూడా లేవని, ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని అన్నారు.



ఇప్పటికైనా ప్రభుత్వాలు వారి అవసరాన్ని గుర్తించి, అవసరమైన ఇళ్ళు, ఉపాధి, ప్రత్యేక పాఠశాలలు, మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని అన్నారు.



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

**కె.ఎల్. యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ గున్నా వెంకటేశ్వర్లు** మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలు ఎక్కువమంది వ్యవసాయ కూలీలుగా ఉన్నారని, వారికి సొంత భూమి లేకపోవడం వల్ల తరతరాలుగా వారు కూలీలుగానే మిగిలిపోతున్నారని, ప్రతి ఎస్సీ కుటుంబానికి భూమిని ప్రభుత్వాలు ఇచ్చినట్లయితే వారు సొంతంగా వ్యవసాయం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుంది అని, తద్వారా దేశంలో పేదరికం కొంత వరకు అయినా తగ్గుతుందని అన్నారు.



**నేషనల్ రీసెర్చ్ స్కాలర్ డా॥ పారా రమేష్** మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 75 యేండ్లు అయినా ఇప్పటికీ ప్రభుత్వాలు దేశంలోని ప్రజలకు కనీస అవసరమైన ఇళ్ళు కూడా అందించలేక పోవడం చాలా అవమానం అని, ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌ను కేటాయిస్తున్నప్పటికీ అవి ప్రజలకి చేరక పోవడం వల్ల ఎస్సీ, ఎస్టీలు ఇంకా పేదరికంలో ఉన్నారు. ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఇళ్ళు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అభిప్రాయపడ్డారు.



**మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు** మాట్లాడుతూ, దేశంలో విద్యావిధానం పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, దేశంలో ఎస్సీ, ఎస్టీ ప్రజలు వారికి అవసరమైన కనీస విద్య పొందలేకపోతున్నారని, వారి కోసం ప్రత్యేక శిక్షణా తరగతుల్ని ఏర్పాటుచేసి వారి అభ్యున్నతి కొరకు ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే జాతి భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. రాజ్యాంగం యొక్క విశిష్టతను గురించి దేశంలోని ప్రజలకు తెలియజేయాలని, తద్వారా అందరికీ దేశం పట్ల, భారత రాజ్యాంగం పట్ల గౌరవం పెరుగుతుందని అన్నారు.

**ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డా॥ చుక్కా నాగభూషణం** మాట్లాడుతూ, 2011 జనాభా లెక్కల ప్రకారం




ఇప్పటికీ మన రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ లిటరసీ రేటు 64 శాతంగానే ఉందని, వాళ్ళలో కూడా లెక్కలు చూస్తే ఎస్సీ, ఎస్టీల శాతం చాలా తక్కువగా ఉందని అన్నారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబం అభివృద్ధి చెందాలంటే అది కేవలం ప్రభుత్వాలు తీసుకునే సరైన నిర్ణయాలపై మాత్రమే ఆధారపడి ఉంటుందని, పుట్టిన ప్రతి బిడ్డా ఉన్నతంగా స్థిరపడే వరకు ప్రభుత్వాలే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం చాలాఉందని అభిప్రాయపడ్డారు.



**రీసెర్చ్ స్కాలర్ గోపి స్వామి** మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వల్ల ఎస్సీ, ఎస్టీ కులాల్లో డ్రాపౌట్స్ పెరిగారు అని, స్కూల్స్ విలీనం చేయడం వలన విద్యార్థులకు భారం పెరిగిపోతుందని, నాణ్యమైన విద్య తగ్గిపోయింది అని వీటన్నింటినీ పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనికి పరిష్కారం పాత విద్యా విధానం కొనసాగించడమే అని అయన తెలియజేశారు.

**డెవలెప్‌మెంట్ కన్సల్టెంట్ జగదీష్ కుమార్** మాట్లాడుతూ,



ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యం గురించి కొన్ని పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, అవసరమైన ప్రజలకు అవి అందడం లేదు. ప్రతి ఒక్కరికీ మంచి ఆరోగ్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు.

**రీసెర్చ్ స్కాలర్ గుమ్మడి ప్రభాకర్** మాట్లాడుతూ, నాగరికత



సమాజంలో దళితుల శరీరాన్ని తాకి వైద్యం అందించే పరిస్థితి ఇంకా కొన్ని ప్రాంతాల్లో రాలేదని, ఉచిత వైద్యాన్ని ప్రభుత్వాలు అందిస్తేనే ప్రస్తుత సమాజంలో మార్పు వస్తుందన్నారు. శారీరక అనారోగ్యం కంటే మానసిక అనారోగ్యం ప్రస్తుతం ఉన్న సమాజంలోని అణగారిన వర్గాల్లో ఎక్కువగా కనిపిస్తోంది అని, దానికి కారణం అంటరానితనం, వివక్ష, చిన్నచూపు అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ప్రోగ్రాం మేనేజర్ శ్యామ్యూల్ అనిల్‌కుమార్, ఫైనాన్స్ మేనేజర్ నాగలక్ష్మి, బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ డా॥ రమణమూర్తి, రీసెర్చ్ కోఆర్డినేటర్ డా. ఉమామహేశ్వరరావు, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ డా॥ ప్రవీణ్ కుమార్, డాక్యుమెంటేషన్ కోఆర్డినేటర్ డా॥ శివశంకర్, ట్రైనింగ్ కోఆర్డినేటర్ యం. హేమలత, రీజనల్ కోఆర్డినేటర్లు, సిటీ కోఆర్డినేటర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వివిధ జిల్లాల నుండి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు మొదలైనవారు సుమారు 200 మంది పాల్గొన్నారు. ■

# సదస్సులో ఆమోదించిన ముఖ్యమైన సిఫార్సులు

## బడ్జెట్

- సబ్‌ప్లాన్ నిధులను నేరుగా ఎస్సీ, ఎస్టీ నోడల్ ఏజెన్సీలకు అప్పగించి, కార్యక్రమాల రూపకల్పన, నిధుల కేటాయింపు, పర్యవేక్షణ అధికారాలు ఇవ్వాలి. ఈ నిధులను జిల్లా యూనిట్‌గా పరిగణించి, జిల్లా నోడల్ ఏజన్సీకి నిధులు కేటాయించాలి. ఆ తర్వాత జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖల ప్రణాళికల ఆధారంగా జిల్లా నోడల్ ఏజెన్సీ నుండి మాత్రమే నిధుల కేటాయింపులు జరపాలి.

## వివక్ష, అంటరానితనం, అత్యాచారాలు

- సబ్‌ప్లాన్ ప్రతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటుచేసి కేసుల విచారణను వేగవంతం చేయాలి.

## విద్య

- సబ్‌ప్లాన్ దేశంలో నెలకొన్న అసమానతలు, వర్ణ వివక్షతపై పోరాడిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ మరియు ఇతర బహుజన సామాజికవేత్తల జీవిత గాథలను, రచనలను పాఠ్యాంశాల ుగా పొందుపరచాలి.
- సబ్‌ప్లాన్ "అమ్మఒడి"తో సంబంధం లేకుండా ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలి.
- సబ్‌ప్లాన్ రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో Phd. చేస్తున్న ప్రతి ఎస్సీ, ఎస్టీ పరిశోధనా విద్యార్థికి నెలకు రూ. 30,000/- ల ఫెలోషిప్ మంజూరు చేయాలి.

## ఉద్యోగం

- ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులతో పాటు గ్రూప్-01, 02, 03, 04 మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను ప్రతి సంవత్సరం భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

## స్వయం ఉపాధి/నైపుణ్యాభివృద్ధి పెంపుదల

- స్వయం ఉపాధి పథకాలు ఏ సంవత్సరంలో మంజూరైతే ఆ సంవత్సరంలోనే గ్రౌండింగ్ పూర్తిచేయాలి. ప్రతి గ్రామంలో సంవత్సరానికి కనీసం 20 మంది యువతీ, యువకులకు స్వయం ఉపాధి క్రింద ఋణాలు మంజూరు చేయాలి.
- నిరుద్యోగ దళిత యువతకు గౌరవమైన వృత్తుల్లో నైపుణ్య శిక్షణ కల్పించి ప్లేస్‌మెంట్ చూపించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నైపుణ్యాభివృద్ధి రెసిడెన్షియల్ సెంటర్లు ఏర్పాటు చేయాలి.

## భూమి

- కొన్ని దశాబ్దాలుగా ఉపయోగంలో లేని చెరువు, కుంట భూములను సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ రైతులకు వాటిపై పూర్తి హక్కులను కల్పించాలి.
- గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ మరియు దాని అనుబంధ వృత్తులపై ఆధారపడిన ప్రతి దళిత, గిరిజన కుటుంబానికి 5 సెంట్లు ఇంటిస్థలం మరియు ఇంటి నిర్మాణానికి రూ॥ 5 లక్షలు ఇవ్వాలి. పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రతి దళిత, గిరిజన కుటుంబానికి ఇంటి స్థలంతోపాటు, ఇంటి నిర్మాణానికి రూ॥ 5 లక్షలు ఇవ్వాలి.
- ప్రతి గ్రామంలో దళితుల శ్మశానవాటికకు కనీసం 2 ఎకరాలను కేటాయించాలి.
- కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా సెల్ఫ్ డిక్లరేషన్‌తో కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

## సామాజిక భద్రత

- ప్రతి ఎస్సీ, ఎస్టీ గృహానికి విద్యుత్ కనెక్షన్, మంచినీటి కుళాయి మరియు మరుగుదొడ్డి ఉచితంగా ఇవ్వాలి.
- అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు కుటుంబాలకు 300 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ ఇవ్వాలి.
- రాష్ట్రంలోని యానాదులను Particularly vulnerable tribal groups (PVTGs) లుగా గుర్తించాలి.

## రాజకీయ ప్రాతినిధ్యం

- పార్టీల సంస్థాగత నిర్మాణంలో, గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు కుల జనాభాకు అనుగుణంగా సభ్యుల సంఖ్య ఉండాలి. గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు రోస్టరు వ్యవస్థ అనుసరిస్తూ ఎస్సీ, ఎస్టీలను పార్టీ ప్రెసిడెంట్లుగా నియమించాలి. ■



జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



గుంటూరు లో నిర్వహించిన జిల్లా సదస్సులో దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2024ను ఆవిష్కరిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మేడిద బాబూరావు తదితరులు



ఏలూరులో నిర్వహించిన జిల్లా సదస్సులో దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2024ను ఆవిష్కరిస్తున్న ఎఐడిఆర్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీమతి మణిసింగ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మేతర అజయ్‌బాబు, ఎన్. లక్ష్మీకుమారి తదితరులు



ఒంగోలులో నిర్వహించిన జిల్లా సదస్సులో దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2024ను ఆవిష్కరిస్తున్న పౌర సమాజ ప్రతినిధులు

# ప్రముఖ రాజకీయ పార్టీ ప్రతినిధులకు మ్యానిఫెస్టో-2024ను అందిస్తున్న డిబిఆర్‌సి సభ్యులు



**విజయవాడ గాంధీ భవన్లో** జరిగిన రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ మ్యానిఫెస్టో సమావేశంలో పాల్గొన్న ఎఐసిసి (ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి) జాతీయ నాయకులు కొప్పుల రాజు ఐ.ఎ.ఎస్., ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ పళ్ళంరాజు, సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు జె.డి. శీలం, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ మొదలైనవారు పాల్గొన్న ఈ సమావేశానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్ గారు పాల్గొని రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందడానికి దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో 2024 ను రూపొందించామని, ఈ అంశాలను కాంగ్రెస్ కమిటీ తమ మ్యానిఫెస్టోలో పొందుపరచి, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కొరకు ప్రయత్నం చేయమని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ డా. రమణమూర్తి, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ పి. రమాదేవి పాల్గొన్నారు.

---



**వైఎస్సార్‌సీపి (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ)** ఏలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆళ్ళ నానీ గారికి దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో 2024ను దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కమిటీ సభ్యులు అందించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ డిబిఆర్‌సి స్వచ్ఛంద సంస్థ గ్రామీణ స్థాయిలో సమాచారం సేకరించి మ్యానిఫెస్టోను రూపొందించడం చాలా గొప్ప అంశం అని, ఈ పనిలో భాగం అయిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ ఈ మ్యానిఫెస్టోలోని అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనిపోయి మ్యానిఫెస్టోలో పొందుపరచేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బి. సురేష్, అజయ్‌బాబు మొదలైనవారు పాల్గొన్నారు.

---

**టిడిపి (తెలుగు దేశం పార్టీ)** పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు గారికి మ్యానిఫెస్టోను ఇస్తున్న డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ గారు, బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ డా. రమణమూర్తి మరియు ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత గారు. నక్కా ఆనందబాబు గారు మాట్లాడుతూ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ దళిత ఆదివాసీల సాధికారత కొరకు విశేష కృషి చేస్తుందని, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కొరకు తయారుచేసిన అంశాలను పార్టీల్లో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.





దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

**భారతీయ జనతా పార్టీ** రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి గారిని డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ మరియు రీజనల్ కోఆర్డినేటర్ రమాదేవి కలిసి దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో 2024ను అందించి మ్యానిఫెస్టో లోని అంశాలను గురించి వివరించారు.






**జనసేన పార్టీ** పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మరియు జనరల్ సెక్రటరి డా. పెదకూడి విజయకుమార్ దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో 2024 ను అందించగా పుస్తకంలోని 10 అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అన్ని అంశాలు పేదవారి అవసరాలు తీర్చేలా వున్నాయని, అందరికీ బాగా ఉపయోగపడతాయని, తమ పార్టీ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ** వ్యవస్థాపకులు, విశ్రాంత ఐ.ఎ.ఎస్., శ్రీ విజయ్‌కుమార్ గారికి దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో 2024ను దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. బి. రమణమూర్తి కలసి అందించారు.





**మ్యానిఫెస్టో-2024 ను** ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ పి. రాజశేఖర్, వైస్ ఛాన్సలర్,ఆచార్య నాగార్జున యూనివర్శిటి, గుంటూరు

# మహిళలకు రక్షణ చట్టాలపై సంయుక్తంగా జిల్లా సమావేశాలు నిర్వహించిన గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) మరియు డిబిఆర్‌సి

**సెర్ప్ (సొసైటి ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టి) మరియు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు మరియు ప్రకాశం జిల్లాల్లో గ్రామీణ మహిళలకు, ఎస్.హెచ్.జి. సభ్యులకు మహిళా రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సెర్ప్ సిఇఒ. ఎ.ఎమ్.డి. ఇంతియాజ్, ఐ.ఎ.ఎస్., దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్ పర్యవేక్షిస్తూ, మహిళా రక్షణ చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని, మహిళలు చైతన్యం పొందిననాడు ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడి ఈ జిల్లా సదస్సులను నిర్వహించారు.**

**విజయవాడ** లోని టిటిడిసిలో మహిళా రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేయగా సెర్ప్ స్టేట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సత్యభామ, డిఆర్‌డిఏ పిడి, ఏపిఎం విజయకుమారి మరియు కమ్యూనిటి లీడర్స్ పాల్గొన్నారు. సెర్ప్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సత్యభామ మాట్లాడుతూ సమాజంలో ప్రతి రోజూ మహిళలకు అవమానాలు, వేధింపులు ఎదురవుతూనే ఉన్నాయని, వాటినుండి బయటపడాలంటే ప్రతి మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ మరియు మిరియాల నళిని మాట్లాడుతూ గృహ హింస చట్టం మహిళా రక్షణ కొరకు ఉన్నప్పటికీ మహిళలు ఇంకా కుటుంబంలో వివక్షకు గురవుతున్నారని, ఈ చట్టం గురించి ఎక్కువ ప్రచారం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అభిప్రాయపడ్డారు.

డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు ఎక్కువగా ఉన్నాయని, ఆడవారు ఈ విషయాలను చెప్పుకోవడానికి భయపడుతూ ఉండడం వల్ల మగవారి అహం పెరిగి బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని, అలాంటివారు మారాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డిఆర్‌డిఏ ఏపిఎం విజయకుమారి బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 గురించి, డిబిఆర్‌సి ఓఎల్‌సి ప్రాజక్టు కోఆర్డినేటర్ అన్నామని పోక్సో చట్టం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయిలో డిబిఆర్‌సి ప్రతినిధులు, డిఆర్‌డిఏ సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి 55 మంది మహిళలు పాల్గొన్నారు.

**గుంటూరు** బ్రాడిపేట లోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న డిబిఆర్‌సి సిఇఒ అల్లడి దేవకుమార్ గారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో మహిళలకు కొన్ని ప్రత్యేకమైన రక్షణ చట్టాలు, హక్కులు కల్పించబడ్డాయని, వాటిని పొందిననాడు ప్రతి మహిళా సమాజంలో ఉన్నతంగా, గౌరవంగా, ధైర్యంగా ఉండగలదని, అవి ప్రతి మహిళకూ తెలియజేయాలనే లక్ష్యంతో డిబిఆర్‌సి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.




గుంటూరు బ్రాడిపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగిస్తున్న **డిఆర్‌డిఏ పిడి హరిహరనాథ్**



జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

**ఏలూరు జిల్లా** సదస్సులో ప్రసంగిస్తున్న జిల్లా జడ్జి రత్నప్రసాద్ గారు




డిఆర్‌డిఎ పిడి హరిహరనాథ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 14 నుండి 21 వరకు చట్టం ముందు అందరూ సమానమని, జాతి, లింగ, కులం, మతం, పుట్టుక, ప్రదేశం ఆధారంగా వివక్ష చూపరాదని, మరియు ఆర్టికల్ 39(2) ప్రకారం మహిళలు, పురుషులు సరైన, జీవనోపాధి, సమాన పనికి సమాన వేతనం పొందాలని, స్థానిక స్వపరిపాలనలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని తెలియజేశారు. తల్లి కడుపులో నుండి బయటకు వచ్చినప్పటి నుండే స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని తెలియజేశారు.

రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప గారు మాట్లాడుతూ, ప్రతి మహిళా అంబేద్కర్ ఇచ్చిన హక్కులు పొందాలని, ధైర్యంగా సమాజంలో బ్రతకాలని అన్నారు. దిశ అడ్వకేట్ విజయలక్ష్మి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ గురించి, గృహ హింస చట్టం-2005 గురించి, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం-2013 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిబి ఆర్‌సి గుంటూరు సభ్యులు, కమ్యూనిటీ నాయకులు మరియు డిఆర్‌డిఎ మహిళలు పాల్గొన్నారు.

**పల్నాడు జిల్లా** నరసరావుపేట, కోటప్పకొండ టిటిడిసి ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించిన జిల్లా సదస్సు ముఖ్య అతిధిగా పల్నాడుజిల్లా డిఆర్‌డిఏ పిడి బాలు నాయక్ గారు మాట్లాడుతూ, మహిళలు కుటుంబాన్ని సక్రమంగా నడిపించటంతోపాటు పిల్లలను బాగా చదివించినప్పుడు సమాజంలో మార్పు వస్తుందని చెప్పారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఉందని, బాల్య వివాహాలు జరగకుండా గ్రామ స్థాయిలో ఎస్‌హెచ్‌జిస్ అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేశామని, మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగినప్పుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, కేసులను తప్పుదారి పట్టిస్తున్న అధికారులపై కేసులు నమోదుచేయడానికి అవకాశాలున్నాయని తెలియజేశారు. ఏపిపిఎం హనుమాన్ నాయక్ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, సాంఘికంగా, సాంస్కృతికంగా, నైతికంగా, ఆరోగ్యంగా, మానసికంగా, శారీరకంగా సమాజంలో రాజకీయంగా అన్ని రంగాల్లో అవకాశాలు పొందిన రోజున మహిళలు అభివృద్ధి సాధించినట్టు అవుతుంది అని తెలియజేశారు.

**బాపట్ల** లోని స్థానిక ఏపి ఎన్‌జిఒ హోంలో నిర్వహించిన జిల్లా సదస్సులో డిపిఎం సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ మహిళ సృష్టికి ప్రతిరూపం అని, కుటుంబంలో మహిళ పాత్ర గొప్పదని,

**ఎన్టీఆర్ జిల్లా** విజయవాడలో నిర్వహించిన జిల్లా సదస్సులో మహిళా చట్టాల గురించి వివరిస్తున్న రిసోర్స్ పర్సన్ మిరియాల నళిని గారు



**బాపట్ల జిల్లా** సదస్సులో మాట్లాడుతున్న డిపిఎం సుబ్బారావు గారు






**పల్నాడు జిల్లా** కోటప్పకొండలో నిర్వహించిన జిల్లా సదస్సులో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పిడి బాలు నాయక్ గారు

**ప్రకాశం జిల్లా** ఒంగోలులో నిర్వహించిన జిల్లా సదస్సులో మాట్లాడుతున్న ఏపిఎం గంటా శ్రీనివాసరావు గారు



అలాంటి మహిళ సామాజికంగా వివక్షతకు గురవుతూనే ఉందని అన్నారు. భారత రాజ్యాంగంలో ఉన్న మహిళా రక్షణ చట్టాలను ప్రతి మహిళా పొందాలని అన్నారు. మెప్మా ఆర్‌పి సరోజినీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు తగ్గాలంటే పోలీస్ వ్యవస్థ సక్రమంగా పనిచేసిననాడు కొంత మార్పు వస్తుందని, సమాజంలో ప్రతిఒక్కరూ మహిళల పట్ల బాధ్యతగా ఉండాలని అన్నారు.

బాపట్ల జిల్లా డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ డి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మహిళల సాధికారత దిశగా పనిచేస్తూ, బాబాసాహెబ్ అంబేద్కర్ కలలను సాకారం చేయుట కొరకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.

**ప్రకాశం జిల్లా** ఒంగోలు లో నిర్వహించిన మహిళా రక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమంలో ఏపిఎం గంటా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ, రాజ్యాంగంలో మహిళల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మహిళల ు ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సమాజంలో మహిళలు మగవారిచే తక్కువగా చూడబడుతున్నారని, వారి సంరక్షణ కొరకు కొన్ని చట్టాలు, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. సిడబ్ల్యుసి ఛైర్మన్ వేము రామాంజనేయులు బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 గురించి, పోక్సో చట్టం మరియు జువైనల్ జస్టిస్ యాక్ట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి డిబిఆర్‌సి మరియు ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

**ఏలూరు జిల్లా** టిటిడిసిలో నిర్వహించిన సదస్సులో జిల్లా జడ్జి రత్నప్రసాద్ గారు పాల్గొని మహిళా రక్షణ చట్టాల గురించి వివరిస్తూ, నాగరికత సమాజంలో అగ్గిపెట్టెల తయారీ నుంచి అంతరిక్షం వైపు మహిళలు ప్రయాణిస్తున్నా, అంటరానితనం మరియు వివక్షత నేటికీ మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్ళు. భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ పొంది సమ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని తెలియజేశారు.

అడ్వకేట్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ, మహిళలు సమస్య ఎదురైనప్పుడు బయటకు చెప్పాలని, అప్పుడే ఆ సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడి, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌ల గురించి ప్రతి తల్లి అవగాహనను పెంచుకొని, పిల్లల సంరక్షణ కొరకు పాటుపడాలని అన్నారు. డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ, మహిళా రక్షణ చట్టాల గురించి ప్రతి మహిళా తెలుసుకోవాలని, ఎవరూ ఏ సమస్యను ఎదుర్కోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వాలు కల్పిస్తున్న అనేక రకాల చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ ఎస్. జ్యోతి మాట్లాడుతూ, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించుట ద్వారా మహిళలు అవగాహన పొందడానికి కాకుండా, ఆ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయడం వల్ల ప్రతి ఒక్కరూ మహిళలపై జరుగుతున్న పలు వర్గాల వివక్షల గురించి తెలుస్తుందని, తద్వారా వాటి పరిష్కారం కొరకు పాటుపడతారని భావించి డిబిఆర్‌సి ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు.

సెర్ప్ మరియు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో అన్ని జిల్లాల నుండి స్వయం సహాయక సంఘా సభ్యులు, డిబిఆర్‌సి ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు 400 మంది సభ్యులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. ■



విజయవాడలో ఫిబ్రవరి, 2024న నిర్వహించిన "COWE" (కాన్ఫడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రన్యూర్స్ ఆఫ్ ఇండియా) జాతీయ సమావేశంలో డిబిఆర్‌సి ఫైనాన్స్ మేనేజర్ శ్రీమతి జె. నాగలక్ష్మి గారికి కోవిడ్-2019లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను "WOW" అవార్డును అందించారు.




# బాలల హక్కుల వారోత్సవాలు




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమాన్ని 2023 నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల్లో నిర్వహించారు.**





వారం రోజులపాటు ప్రతి రోజూ ఒక్కొక్క కార్యక్రమాన్ని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో మరియు అన్ని ఒ.ఎల్.సీ.లలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బాల బాలికల్ని చైతన్యం చేసి వారి భవిష్యత్‌కు పునాదులు వేయడం, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమీషనర్ గౌ॥ జానకి గారు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు గారు, బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ సి.హెచ్. శ్రీధర్, ప్రకాశం జిల్లా కురిచేడు మండలంలో ఎమ్ఆర్ఓ, ఎమ్ఇఓ, ముండ్లమూరు మండల ఎమ్‌పిడిఓ, కొరిశపాడు మండలంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు అభివృద్ధి అధికారి డిఆర్‌డిఎ పిడి, పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ఎంపిడిఓ జి.వి. సత్యనారాయణ మొదలైనవారు పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు.

చదువుకోవడం మా హక్కు – బాల్య వివాహాలు మాకు వద్దు అనే కార్యక్రమంలో అన్ని జిల్లాల్లో స్కూల్స్, హాస్టల్స్ కాలేజీలలోని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించగా, ప్రకాశం జిల్లా అలవలపాడులో 75 మంది, విఠలాపురం ఎంపిపిఎస్ స్కూల్‌లో 30 మంది, దర్శి మండలం సామంతపూడి ఎమ్‌పిపిఎస్ స్కూల్‌లో 90 మంది, నాయుడుపాలెం ఎంపిపిఎస్‌లో 20 మంది, వేంపాడు ఎంపిపిఎస్‌లో 60 మంది, విజయవాడ కలెక్టర్ ఆఫీసు నందు 50 మంది కేర్ అండ్ షేర్ ప్రాథమిక పాఠశాల నందు 300 మంది, వైఎస్సార్ కాలనీలో ఎమ్‌పిపిఎస్ స్కూల్‌లో 30 మంది, పల్నాడు జిల్లా బొల్లవరం జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 45 మంది, పల్నాడు లోని కట్టమూరు గ్రామం జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 250 మంది పిల్లలతో, మేడికొండూరు బేడ బుడగ జంగాల కాలనీలో ఎమ్‌పిపిఎస్ స్కూల్‌లో 105 మంది, ఇనిమెట్ల గ్రామం జెడ్‌పిహెచ్‌ఎస్ లో 220 మంది, దూళిపాళ్ళ ఎమ్‌పిపిఎస్ స్కూల్లో 28 మంది విద్యార్థులు



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

పాల్గొనగా, గుంటూరు, బాపట్ల మరియు ఏలూరు జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు.

పౌష్టికాహారంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పల్నాడు జిల్లా పరిషత్ హై స్కూల్ ఉప్పలపాడు ఎమ్‌పిపిఎస్ స్కూల్, సత్తెనపల్లి పట్టణంలో శ్రీ చైతన్య ప్రాథమిక పాఠశాల, ప్రకాశం జిల్లా తాళ్ళూరు మండలం బొద్దికూరపాడు ప్రాథమిక పాఠశాల, దర్శిలోని చెంచు కాలనీ ఎంపిపిఎస్ స్కూలు, లింగంగుంట్ల శంకర భారతి జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూలం, గోపాలాపురం ఎంపిపిఎస్ స్కూలు, ఏలూరు జిల్లా కొప్పాక గ్రామం, బాపట్ల జిల్లాలో విప్పర్ల వారి పాలెం, గుంటూరు లో డంపింగ్ యార్డు, శుద్దపల్లి డొంక, తెనాలి లోని ఓఎల్‌సీ, ఎన్టీఆర్ జిల్లాల్లో వివిధ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు మొదలైనవారు పాల్గొని విద్యార్థులకు పౌష్టికాహారం గురించి వివరించారు.

బాల్య వివాహాలు అరికట్టాలి అనే కార్యక్రమంలో పల్నాడు జిల్లా, నరసరావు పేట మాగం పుల్లారావు కాలనీ లోని ఎంపిపిఎస్ స్కూల్‌లో 18 మంది పిల్లలకు, మున్సిపల్ హైస్కూల్ నందు 400 మంది పిల్లలకు, అబ్బూరు గ్రామంలో జెడ్‌పిహెచ్‌ఎస్ లో 120 మంది పిల్లలకు, రామకృష్ణాపురం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో బాలల హక్కుల గురించి 275 మంది పిల్లలకు బాలల హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్‌ఇఓ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ అసిస్టెంట్ పిడి సంతోష్‌కుమారి, హెచ్.ఎం. పాపారావు, సచివాలయ సెక్రటరి హుస్సేన్, ఎఎన్ఎం నాగేంద్రమ్, మహిళా పోలీసు, స్కూలు సిబ్బంది, సూపర్వైజర్ అరుణ, వైస్ ప్రిన్సిపల్ సుజాత పాల్గొన్నారు.

ఏలూరు వైఎస్సార్ కాలనీలో గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో బాలికలకు సచివాలయం మహిళా పోలీసు అనురాధ అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని, తల్లులు పిల్లలకు వివరించి తగు జాగ్రత్తలు చెబుతూ పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.



బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు డిబిఆర్‌సి రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న **రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ జానకి గారు**



**బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గారు**

గుంటూరు జిల్లా పెదపలకలూరు జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 500 మంది పిల్లలకు బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె. శైలజ గారు, కమ్యూనిటీ హెల్త్ కో ఆర్డినేటర్ ఎమ్. సుజాత గారు, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు. ప్రత్తిపాడులోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో 25 మంది విద్యార్థులకు బాల్య వివాహాలు, బాలల హక్కులు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌ల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు, పిల్లల తల్లిదండ్రులు మొదలైనవారు పాల్గొన్నారు.

## బాలల చట్టాలు - అవగాహన కార్యక్రమాలు

పల్నాడు జిల్లాలో రాజుపాలెం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పిల్లలకు బాలల చట్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం శైలజ గారు బాల కార్మిక చట్టం, పోక్సో చట్టం, విద్యాహక్కు చట్టాల గురించి తెలియజేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో మున్సిపల్ కార్పొరేషన్ యుపి స్కూల్‌లో 137 మంది పిల్లలకు పోక్సో చట్టం, జువైనల్ జస్టిస్ యాక్ట్, విద్యా హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలల హక్కులు మరియు వారి రక్షణ చట్టాల గురించి అవగాహన సదస్సుని ఏర్పాటు చేయగా స్కూల్ టీచర్ బి. విశ్వనాథ్, సివిఎస్ ప్రసాద్, ఏ. రమేష్, బి. మధుసూధనరావు, జాన్ మరియు సచివాలయ అడ్మిన్ గోసు బాలయ్య గార్లు పాల్గొన్నారు.



## క్విజ్, ఆటల పోటీలు - బహుమతుల ప్రధానం

డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల వారోత్సవాల్లో బాపట్ల జిల్లాలో 1375 మంది పిల్లలకు, ప్రకాశం జిల్లాలో 1299 మంది పిల్లలకు, గుంటూరు జిల్లాలో 932 మంది పిల్లలకు, పల్నాడు జిల్లాలో 405 మంది పిల్లలకు, ఎన్‌టిఆర్ జిల్లాలో 585 మంది పిల్లలకు, ఏలూరు జిల్లాలో 592 మంది పిల్లలకు మరియు ఓఎల్‌సీ పిల్లలందరికి బాలల హక్కుల గురించి అవగాహన కల్పించారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మొదటి, రెండవ, మూడవ బహుమతులతోపాటు సర్టిఫికెట్లు అందించారు.

**ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్లు పి. రమాదేవి, డి. కోటేశ్వరరావు, ఎమ్. చిన్నప్ప, ఏరియా కోఆర్డినేటర్లు జ్యోతి, మల్లేశ్వరి, స్వాతి, వెంకట్రావు, రాజశేఖర్, యం.వి.రమణ, కోటిరత్నం, నాగమణి, వెంట్రావు, వీరయ్య, ఝాన్సీ, భగవాన్, సిటీ కోఆర్డినేటర్లు రవితేజ, నిర్మల, వేణు, కోటేశ్వరరావు, ఓఎల్‌సి టీచర్లు మరియు వాలంటీర్లు ముఖ్యపాత్ర పోషించారు.** ■

# వేస్ట్ పిక్కర్ల చైతన్యానికై "కళాజాత"





**సంచార జాతులను సంఘటితం చేసే కార్యక్రమంలో భాగంగా బొల్లిముంత శివరామ్‌కృష్ణ ఫౌండేషన్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మరియు ది జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా "ఆట, పాటలతో కూడిన వీధి నాటకాలు" ప్రదర్శించారు.** కళాకారులు మరియు కళాకారుల దగ్గర శిక్షణ పొందిన చెత్త ఏరుకునే సంఘంలోని కొంత మంది ఔత్సాహికులతో "సంచార జాతుల చైతన్య కళాజాత" పేరుతో ఈ వీధి నాటకాల్ని ప్రదర్శించడం జరిగింది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్‌తో కలిసి పనిచేస్తున్న వ్యర్థాల్ని సేకరించే వారి నివాసాల వద్ద చేయడం జరిగింది. దాదాపు 30 ప్రాంతాల్లో కవర్ చేస్తూ 7 జిల్లాల్లో పర్యటించడం జరిగింది. ఐకమత్యం వల్ల ఉండే ఉపయోగాలు, పిల్లల విద్య మరియు మహిళా సాధికారత గురించి ఈ వీధి నాటిక కార్యక్రమాలతో విస్తృతంగా ప్రస్తావించడం జరిగింది. ఈ ప్రాజక్టు ప్రారంభంలో, దీనిని ప్లాన్ చేసినప్పుడు, పాటలు మరియు 4 భాగాల స్కిట్‌ను ఒక పార్టిసిపేటరీ విధానం ద్వారా వ్రాయబడింది. ఇందులో సంఘ సభ్యులు, కళాకారులు పాటలు మరియు స్కిట్‌లను రూపొందించడానికి కలిసి వచ్చారు. ఈ కార్యక్రమాలు ఒక నెలపాటు కొనసాగాయి.

అలాగే పాటలు వారి సమస్యలను వివరంగా అర్థం చేసుకోవడంలో ఏవిధంగా సహాయపడుతున్నాయో సంఘంలోని వారు చెప్పడం జరిగింది, సంఘంగా మనల్ని మనం ఎలా బలపరుచుకోవడం వంటి విషయాలు బాగా అర్థం అయ్యాయి అని వారు అనడం జరిగింది. ■



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## విశాఖపట్నం

# బాలల హక్కుల వారోత్సవాలు

బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమం విశాఖపట్నంలో 9 ప్రాంతాల్లో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించగా అన్ని ప్రాంతాలలో 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 803 మంది పిల్లలు ఉన్నారు. వారిలో 422 మంది విద్యార్థులు 6 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు ఉన్నారు. వీరిలో సుమారు 280 మంది పిల్లలు నిత్యం ఔట్‌డోర్ లెర్నింగ్ సెంటర్‌లలో చదువుకుంటున్నారు. వీరందరికీ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా విద్య యొక్క ప్రాముఖ్యత, పౌష్టికాహారం మరియు బాల్య వివాహాలు, బాలల హక్కుల గురించి అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు స్వచ్ఛందంగా పాల్గొని, బాల బాలికలను ప్రోత్సహించేందుకు విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, తినుబండారాలను పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిబిఆర్‌సి సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.























# బాలలే భవిష్యత్ నిర్దేశకులు

■ శ్రీ ఎ.ఎమ్.డి. ఇంతియాజ్, ఐ.ఎ.ఎస్., సి.ఇ.ఒ., సెర్ప్ ■

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో విజయవాడలోని ఇండియా మెడికల్ అసోసియేషన్ సమావేశ మందిరం నందు **17.12.2023**న డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల విజ్ఞాన కేంద్రం విద్యార్థులతో రాష్ట్ర స్థాయిలో బాలోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సెర్ప్ సి.ఇ.ఒ. ఐ.ఎమ్.డి.ఇంతియాజ్ గారు మాట్లాడుతూ, బాల బాలికలు ఈ దేశ సంపదలని, వారికి అవసరమైన విద్య, ఆరోగ్యం అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని, ప్రభుత్వం తరపున వారికి అవసరమైన అన్ని సదుపాయాలను అందిస్తామని తెలిపారు. డిబిఆర్‌సి నిర్వహిస్తున్న కార్యక్రమాలు అట్టడుగున ఉన్న ప్రతి ఒక్కరి సామాజిక, ఆర్థిక స్థితిగతుల్ని మెరుగుపర్చేలా ఉన్నాయని, పేదవాళ్ళ సాధికారత కొరకు పనిచేయడం గొప్ప విషయం అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న ఒఎల్‌సి విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించి భవిష్యత్‌లో నిర్వహించే ప్రతి పనిలో తనూ భాగం అవుతానని, సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కనీస గుర్తింపు లేకుండా జీవిస్తున్న వేస్ట్ పిక్కర్లు, సంచార జాతులు, వలస కార్మికుల పిల్లలను గుర్తించి వారికి అవసరమైన విద్య, ఆరోగ్యం జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం కొరకు ఒఎల్‌సీల ను స్థాపించామని, ప్రస్తుతం **1500** మంది పిల్లలు ఈ సెంటర్లలో ఆహ్లాదకరమైన విద్యను నేర్చుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు జిల్లాల్లో **43** ఒఎల్‌సీ సెంటర్లు నడుపుతున్నామని, భవిష్యత్‌లో అవసరాన్ని బట్టి ఇంకా ఎక్కువ స్థాపిస్తామని తెలిపారు. వీళ్లని భవిష్యత్‌లో ఉన్నతంగా స్థిరపడేలా డిబిఆర్‌సి ప్రయత్నం చేస్తుందని తద్వారా వారి కుటుంబ జీవన పరిస్థితులు మారతాయని అందుకొరకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

రాష్ట్ర బాలల కమీషన్ సభ్యులు శ్రీ రాజేంద్రకుమార్ గారు మాట్లాడుతూ, పిల్లలకు అవసరమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని, కానీ ఏ గుర్తింపు లేకుండా మారుమూల ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారిని గుర్తించి వారికి విద్యను అందిస్తున్న డిబిఆర్‌సి సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, విద్య ఒక్కటే పేదవారు సమాజంలో ఎదగడానికి తోడ్పడుతుందని, ఈ ఓఎల్‌సీల పిల్లలు ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడతాయని, అందుకు తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు.

పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్నగారు, న్యూఢిల్లీ ఈ కార్యక్రమంలో పాల్గొని, డిబిఆర్‌సి నిర్వహిస్తున్న ఒఎల్‌సీలు పిల్లలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో వారికి అవసరమైన చదువుతోపాటు ఆటలు, పాటలు అందించడం మంచి ప్రయత్నం అని,


నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్








ఇలాంటి కార్యక్రమాలు బెంగుళూరు, ఢిల్లీలో కూడా ఏర్పాటు చేస్తామని, అందుకు డిబిఆర్‌సి నుండి అవసరమైన సూచనలు సలహాలు పొందుతామని తెలిపారు. పిల్లలు ప్రదర్శించిన ఆటలు, పాటలు చాలా బాగున్నాయని, ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం నిర్వహించిన డిబిఆర్‌సి భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ కార్యక్రమాలు చెయ్యాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి విజయవాడ, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 14 ఓఎల్‌సీ సెంటర్ల నుండి 200 మంది బాల బాలికలు, ఆయా సెంటర్ల ఫెసిలిటేటర్లు పాల్గొనగా ఇండియా లేబర్‌లైన్ ప్రతినిధులు మాధవ్, సురేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ■




# డిబిఆర్‌సి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి మనకు స్వాతంత్ర్యం లభించింది. అప్పట్లో రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది.**

దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ కమిటీ అధ్యక్షునిగా బాబాసాహెబ్ అంబేద్కర్ కీలక బాధ్యతలు చేపట్టారు. రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ సభకు (అంటే తాత్కాలిక పార్లమెంట్) సమర్పించగా, ఎన్నో సవరణలు చేసిన తర్వాత భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అలా రూపుదిద్దుకున్న రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజే భారత గణతంత్ర దినంగా జరుపుకుంటాం. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశమంతటా వాడవాడలా ప్రజలు భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ ప్రవేశికను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ అన్ని జిల్లాల్లోని పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించింది.

**ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం లక్కవరం గ్రామంలో** గణతంత్ర




దినోత్సవాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగంలో భారత పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచనలను భావ ప్రకటనలోను, విశ్వాసములోను, నమ్మకములోను, ఆరాధనలోను, స్వేచ్ఛను ప్రజలందరికీ సమానంగా ఇచ్చిన ఈ రాజ్యాంగం గురించి విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారి జి. సుబ్బయ్య తెలియజేశారు. ఏరియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకట్రావు అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి. రమణ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే దేశంలోని పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు, పెంపొందించుకొన్నామని, విద్యార్థి, విద్యార్థులు భారత రాజ్యాంగంను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 17 మరియు 21 ఆర్టికల్‌పై ఏ ఒక్కరి కులం, మతం, పేరుతో వివక్ష చూపరాదని అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు జి. పూర్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా 18 సంవత్సరాల లోపు బాలల 42 హక్కులు పొందడం జరిగిందని, వాటిలో ప్రధానంగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభి వృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కులుగా వర్గీకరించడం జరిగిందని వివరించారు. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకాయమ్మ, కోటేశ్వరరావు, మనోజ్ కుమార్, ఎం. చిరంజీవి, నాగమణి పాల్గొన్నారు. తదుపరి రాజ్యాంగ ప్రవేశికలోని ముఖ్యాంశాలతో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను విద్యార్థిని, విద్యార్థులు తిలకించారు.



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

**కురిచేడు మండలం డా॥ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలుర హాస్టల్లో** రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించగా, ఈ కార్యక్రమంలో మండల డిప్యూటి తహశీల్దార్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు 454 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దర్శి మండలం ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో దర్శి– 1 విద్యాశాఖ అధికారి కె. రఘురామయ్య, దర్శి–2 విద్యాశాఖ అధికారి బి. రమాదేవి, ప్రకాశం, బాపట్ల రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సావిత్రి, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్బారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**ఒంగోలులోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లో** రిపబ్లిక్‌డే వేడుకల్లో భాగంగా రాజ్యాంగ ప్రవేశిక మరియు రాజ్యాంగం లోని ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు రాజ్యాంగ పరిషత్, రాజ్యాంగ ప్రవేశిక, రాజ్యాంగ ముసాయిదా కమిటీ, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశి సూత్రాలు మరియు అంబేద్కర్ పోషించిన పాత్ర గురించి వివరించారు. అనంతరం ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసిన ఫొటోల యొక్క సారాంశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక అంజయ్యరోడ్‌లోని పివిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో రిపబ్లిక్‌డే వేడుకలు నిర్వహించగా స్కూల్ హెడ్‌మాస్టారు మువ్వ రాధిక గారు పౌరుల హక్కులు, బాధ్యతలు గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్కూల్ టీచర్ ఎన్. స్టాలిన్ రాజ్యాంగ ప్రవేశిక యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. డిబిఆర్‌సి బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ డా. రమణమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశిక యొక్క ముఖ్యాంశాల యొక్క సారాంశాన్ని విద్యార్థులకు వివరించారు. డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ డి. కోటేశ్వరరావు విద్యార్థులు అందరితో రాజ్యాంగ ప్రవేశికను పలికించారు. సిటీ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

**బాపట్ల అద్దంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో** రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ కన్నెగంటి రాజేశ్వరమ్మ పాల్గొని భారత రాజ్యాంగం గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజాన్ని చైతన్యపరచాలని కోరారు. విద్యాన్‌జ్యోతి చంద్రమౌళి (పురావస్తు శాస్త్ర పరిశోధకులు) మరియు రిటైర్డ్ రీజనల్ జాయింట్ డైరక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డా. ఉబ్బా దేవపాలన్ మరియు సివిక్స్ లెక్చరర్ కె. బుజ్జిబాబు, తెలుగు లెక్చరర్ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.



**రావినూతల మండల ప్రాథమిక పాఠశాల్లో** గ్రామ సర్పంచ్ శ్రీమతి చాట్ల విజయవీణ జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి భారత రాజ్యాంగం ప్రవేశిక ముఖ్యాంశాల గురించి తెలియజేశార–ు. కార్యక్రమంలో రావినూతల గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థినీ–విద్యార్థులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ఏరియా కోఆర్డినేటర్ పి. వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

**బాపట్ల అక్బర్ నగర్‌లోని గురుకుల పాఠశాల** నందు నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ భవానీదేవి, ఉపాధ్యాయురాలు నిర్మల, లీల గారు పాల్గొని విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. అనంతరం త్రవ్వకాల దగ్గరలో ఉన్న మున్సిపల్ హైస్కూల్లో రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించగా హెచ్ఎం సైన్స్ టీచర్ బుజ్జి, డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలును ఏరియా కోఆర్డినేటర్ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు.

**పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం జెడ్.పి. హెచ్. పాఠశాలలో** రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్‌లో స్కూల్ హెచ్ఎం సుగుణ, టీచర్లు మరియు







అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. డిబిఆర్సి రీజనల్ కోఆర్డినేటర్ ఎం. చిన్నప్ప పాల్గొన్నారు. ఏరియా కోఆర్డినేటర్ జి. కోటిరత్నం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్కూల్ పిల్లలకు రాజ్యాంగంపై అవగాహన కల్పించడానికి ఈ ఫొటో ఎగ్జిబి షన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎం. చిన్నప్ప మాట్లాడుతూ చిన్నతనం నుంచీ పిల్లలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని, సమాజంలో ఉన్నత ఉద్యోగాలను సంపాదించుకోవాలని కోరారు. హెచ్ఎం సుగుణ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలలకు రక్షణ లేకుండా పోయిందని వారిపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని, వీటిని రూపుమాపడం మన చేతుల్లోనే ఉందని తెలియజేశారు. అనంతరం నకరికల్లు మండలం కస్తూర్బా గాంధీ బాలిక హాస్టల్‌నందు రాజ్యాంగ ప్రవేశిక ముఖ్య అంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహిచగా, ఈ కార్యక్రమానికి మహిళా పోలీసు ఏఎన్ఎం, స్కూల్ హెచ్ఎం, టీచర్లు పాల్గొన్నారు.

**సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో** రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించగా సత్తెనపల్లి మండల విద్యాశాఖాధికారి ఎ. శ్రీనివాసరావు, హెచ్ఎం పాపయ్య, ఉపాధ్యాయులు, 172 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా, సత్తెనపల్లి సుగాలి కాలనీ జడ్పిహెచ్ఎస్ స్కూలు నందు నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం లతా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు నాగరాజు రామిరెడ్డి, భారతి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ఏరియా కోఆర్డినేటర్ యం. వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**నరసరావుపేట లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహము నందు** రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫొటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించగా, ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సంతోష్ కుమార్, వసతిగృహ సంక్షేమ అధికారులు నబిహావబి, జయలక్ష్మి, డిబిఆర్సి పల్నాడు మరియు గుంటూరు రీజనల్ కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప పాల్గొని గణతంత్ర దినోత్సవ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.

**గుంటూరులోని స్థానిక లూర్థు పాఠశాల నందు** రాజ్యాంగ ప్రవేశిక యొక్క ముఖ్యమైన అంశాల గురించి ఫొటో ఎగ్జిబిషన్ జరుగగా, ముఖ్య అతిథిగా డిబిఆర్సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత, పాఠశాల సిబ్బంది రాజ్యాంగ ప్రవేశిక విశిష్టత మరియు అందులోని అంశాలు విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌డిఒ శ్రీ రమ్య, జెడ్పిటిసి, ఎంపీపీ, స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, స్కూల్ టీచర్స్, సచివాలయం స్టాఫ్ మరియు గుంటూరు డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ రవితేజ పాల్గొన్నారు. **ఎన్టీఆర్, ఏలూరు మరియు విశాఖపట్నంలో కూడా డిబిఆర్సి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.** ■



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# రాష్ట్రవ్యాప్తంగా చదువుల తల్లి సావిత్రిభాయి పూలే జయంతి నిర్వహించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్





**సంఘ సంస్కర్త, ఉద్యమశీలి, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు, గొప్ప రచయిత్రి, "స్త్రీ, పురుషులు కుల మతాలకు అతీతంగా అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి" అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిభాయి పూలే. ఆమె జయంతిని పురస్కరించుకుని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించింది.**

- గుంటూరు రాజాగారి తోట లోని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల హాస్టల్‌లో సావిత్రిభాయి పూలే 193వ జయంతి కార్యక్రమంలో డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత పాల్గొని మాట్లాడుతూ, ప్రతి విద్యార్థినీ బాగా చదువుకోవాలని, సావిత్రిభాయి పూలే లాగా మంచి మనసు, ఆలోచన కలిగి, సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని తెలిపారు. దేశంలో అంటరానితనం, వివక్షత, మహిళలు అంటే చిన్నచూపు ఇంకా కొనసాగుతున్న ఈ రోజుల్లో ప్రతి విద్యార్థినీ బాగా చదివి సమాజంలో మార్పు కోసం ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ వి.రవితేజ, కె.నిర్మల, కో-ఆపరేటివ్ సూపర్వైజర్ బి.రమేష్, హాస్టల్ ఇంఛార్జి లీలా భాయ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.
- గుంటూరు జిల్లా, ఆత్మకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమం లో 100 మంది విద్యార్థులు, స్కూల్ ప్రిన్సిపల్ శంకర్ గారు మరియు స్టాఫ్ పాల్గొన్నారు.
- పలకలూరు జెడ్‌పిహెచ్ హైస్కూల్లో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించగా 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.
- గుంటూరు లోని డంపింగ్ యార్డు, బుడంపాడు, సుద్దపల్లి డొంక ఒఎల్‌సి సెంటర్లలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు.
- పల్నాడు జిల్లా నరసరావుపేట లోని శంకర్ భారతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సావిత్రిభాయి పూలే జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిబిఆర్‌సి సిటీ కోఆర్డినేటర్ వేణు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి-2 ఎస్. నాగేశ్వరరావు, ప్రధాన ఉపాధ్యాయురాలు పార్వతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలికలను ఉద్దేశించి విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలికల విద్య, మహిళల హక్కులు, నిమ్న వర్గాల అభ్యున్నతి మరియు అభాగ్యుల కొరకు ఆమె చేసిన కృషి అభినందనీయమన్నారు.




- సత్తెనపల్లి మండలం నందిగామ పరిధిలో అంబేద్కర్ బాలికల గురుకుల జూనియర్ కాలేజీలో మరియు రాజుపాలెం, గణపవరం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో, సత్తెనపల్లి మండలం కట్టమూరు జడ్‌పిహెచ్ స్కూల్లో, సత్తెనపల్లి చెంచు కాలనీ మరియు బుడగ జంగాల కాలనీ ఓఎల్‌సి రెండు సెంటర్ల నందు సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.
- బాపట్ల జిల్లా, చీరాల లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల నందు మరియు శృంగారపురంలోని పాఠశాలలో సావిత్రిభాయిపూలే జయంతి కార్యక్రమంను నిర్వహించగా విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. కొరిశపాడు మండలంలోని అంబేద్కర్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాల నందు సావిత్రిభాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించగా, కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజక్టు సిడిపిఓ ఎ. కృష్ణ కుమారి మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.
- ప్రకాశం జిల్లా ఒంగోలు దత్తాత్రేయ కాలనీ, ముండ్లమూరు మండలంలోని వేంపాడు ఎస్సీ కాలనీలోని ఎంపీపీ స్కూల్లో సావిత్రిభాయిపూలే జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. దర్శి మండలం సాయి నగర్ డిఎస్టి కాలనీలో కూడా నిర్వహించగా సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల అభివృద్ధి అధికారి హనుమంతరావు గారు శిశు సంక్షేమ శాఖ ఐసీడిఎస్ సిడిపిఓ సిహెచ్ భారతీ గారు, ఉపాధ్యాయుల ం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.
- విజయవాడ రూరల్ మండలం వైఎస్సార్ కాలనీలో అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు సావిత్రాభాయిపూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. డిబిఆర్‌సి సిటీ కోఆర్డినేటర్ మల్లీశ్వరి అధ్యక్షత వహించగా ఉపాధ్యాయిని సురేఖ గారు మాట్లాడుతూ సావిత్రిభాయిపూలే గారు బాలికల విద్య కోసం నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని తెలియజేశారు. వాంబే కాలనీలో నిర్వహించిన పూలే జయంతి వేడుకలో స్కూల్ హెచ్ఎం ప్రసాద్ గారు మరియు పిల్లలు పాల్గొన్నారు.
- ఏలూరు జిల్లా ధర్మాజిగూడెం మరియు ఇతర గ్రామాల్లో సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన మాతా సావిత్రిభాయిపూలే జయంతి కార్యక్రమంలో అన్ని జిల్లాల్లోని రీజనల్ కోఆర్డినేటర్లు, ఏరియా కోఆర్డినేటర్లు, సిటీ కోఆర్డినేటర్లు, ఓఎల్‌సి సిబ్బంది మొదలైనవారు పాల్గొని ఘనంగా నిర్వహించగా, అన్ని ప్రాంతాల్లో స్థానిక సచివాలయ సిబ్బంది, పాఠశాల మరియు కళాశాల సిబ్బంది మరియు వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.** ■

# డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ 125 అడుగుల సామాజిక న్యాయ మహాశిల్పంను సందర్శించిన అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ విద్యార్థులు



**చెత్త ఏరుకోవడం, ఎలుకలు పట్టడం, కాలువల్లో చేపలు పట్టడం మరియు ఇతర అసంఘటిత రంగాలలో దినసరి కూలీల ుగా ఉంటూ గ్రామాల్లో, పట్టణాల్లో ఊరికి దూరంగా రోడ్లప్రక్కన, రైల్వే పట్టాల ప్రక్కన, కాలువల ప్రక్కన, కొండలమీద, శ్మశానాల దగ్గర నివసిస్తున్న కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యపై కనీస అవగాహన కల్పించి వారిని పాఠశాలల్లో చేరేవిధంగా ప్రోత్సహించేందుకు, పిల్లలు బడిలో వివక్షత, ఆత్మన్యూనతకు గురికాకుండా వారికి అవసరమైన విద్యాబుద్ధులు నేర్పించడం, తోడ్పాటును అందించడం కొరకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారి నివాస ప్రాంతాల్లోనే "బాలల విజ్ఞాన కేంద్రాలు" (అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లు) నిర్వహిస్తున్నది.**

ఈ పిల్లలకు డా॥అంబేద్కర్ జీవిత విశేషాలను గురించి తెలియజేసి, వారిలో స్ఫూర్తిని నింపాలని భావించి విజయవాడలో ఏర్పాటుచేసిన 125 అడుగుల విగ్రహాన్ని, లైబ్రరీ సందర్శన! ఏర్పాటు చేయడమైనది.

డిబిఆర్‌సి డైరెక్టర్ అల్లడి దేవకుమార్ ఈ విద్యార్థుల సందర్శన గురించి మాట్లాడుతూ, దేశంలో ప్రతి విద్యార్థి అంబేద్కర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, చిన్న పిల్లలప్పుడే అంబేద్కర్ గురించి తెలియజేయడం వల్ల వారు బాగా అర్థం చేసుకుని అంబేద్కర్ కలలు కన్న సమాజం కోసం అడుగులు వేస్తారని, ఫొటో ఎగ్జిబిషన్‌లో ఒక్కొక్క చిత్రాన్ని చూపిస్తూ వాటికున్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ప్రోగ్రాం మేనేజర్ శామ్యూల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విద్యార్థులు సందర్శించడం చాలా గొప్పగా ఉందని, ప్రతి విద్యార్థీ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడడానికి ఈ సందర్శన కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు.

అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అన్నామణి గారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 19 ఓఎల్‌సీల నుండి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారని, అన్ని సెంటర్ల ఫెసిలిటేటర్లు, ఓఎల్‌సీ కోఆర్డినేటర్లు పాల్గొనగా, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చాలా ఆనందంగా గడిపారని, అంబేద్కర్ గురించి అక్కడ ఏర్పాటు చేసిన లైబ్రరీ నుండి చాలా విషయాలు తెలుసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియా లేబర్‌లైన్ సభ్యులు, మాధవ్, ఈశ్వర్, సురేష్, విజయవాడ డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ రమాదేవి, సిటీ కోఆర్డినేటర్లు స్వాతి, మల్లేశ్వరి, వెంకట్రావు, ఏలూరు జిల్లా సభ్యుడు బి. సురేష్, గుంటూరు సభ్యులు రవితేజ, రాజశేఖర్, రమేష్, ధనరాజ్, డిబిఆర్‌సి ఫైనాన్స్ సభ్యులు హనుమంతు మొదలైనవారు పాల్గొన్నారు. ■



## విశాఖపట్నం డిబిఆర్‌సి కృషితో త్రాగునీటి సమస్య పరిష్కారం



**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గత సంవత్సర కాలంగా విశాఖ జిల్లాలో పనిచేస్తున్నది. అందులో భాగంగా కంచరపాలెంలోని గాంధీనగర్‌లో వేస్ట్ పిక్కర్ల యొక్క జీవనాభివృద్ధి కోసం ఆయా ప్రాంతాలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశ్యం సమస్యల్ని గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయడం.**

ఈ ప్రాంతంలో నివసిస్తున్న వేస్ట్‌పికింగ్ మీద ఆధారపడి జీవిస్తున్న 34 కుటుంబాలు రోజుకు రూ.300/- నుండి రూ.500/- మాత్రమే సంపాదిస్తారు. ఈ అరకొర సంపాదనతోనే కుటుంబ సమస్యలు, ఇంటి అవసరాలు, పిల్లల చదువుల ఖర్చులు తీర్చుకోవాలి. వర్షాకాలంలో చెత్త దొరక్క ఈమాత్రం ఆదాయం కూడా రాదు. త్రాగునీరు లేకపోవడం వీరు ఎదుర్కొంటున్న సమస్యల్లో మరొక మరొక ప్రధానమైనది. దీని వల్ల కనీస అవసరాలు కూడా తీరక ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్నిసార్లు నీళ్ళు కొనుక్కోవలసి వస్తోంది. కమిటీ మీటింగ్‌లలో భాగంగా ఇక్కడి ప్రజల త్రాగునీటి సమస్యను గుర్తించి, దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని, ఈ సమస్యను పరిష్కరించుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

డిబిఆర్‌సి ఫీల్డ్ మొబిలైజర్ నిఖిల, కమ్యూనిటీ మొబిలైజర్ అజయ్‌ల ఆధ్వర్యంలో ఏరియా కార్పొరేటర్ కె.వి.ఎన్. శశికళ గారికి, సచివాలయం సిబ్బందికి గాంధీనగర్ లోని వేస్ట్ పిక్కర్ల కుటుంబాలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను గురించి తెలియపరచి, సమస్యను పరిష్కరించాల్సిందిగా వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. దీనికిగాను నీటిపారుదల ఏ.ఇ. గారు స్పందించి రోజుకు ఆ ప్రాంతానికి రెండు తాగునీటి ట్యాంకులు కేటాయించడం జరిగింది. తమ ప్రాంత మంచినీటి సమస్యను పరిష్కరించడంలో డిబిఆర్‌సి చేసిన కృషికి వేస్ట్ పిక్కర్ల కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలియజేశారు. ■

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జి.ఒ.యం.ఎస్.నెం. 469, తేది: 29.09.2023 లో విడుదలచేసిన ఉత్తర్వుల ప్రకారం

## ఎస్సీ, ఎస్టీ, బిసి లకు కుల, నివాస మరియు పుట్టిన తారీఖు ధృవీకరణ పత్రం జారీ మార్గదర్శకాలు

- దరఖాస్తుదారులు తగిన అధికారి నుండి పొందిన కుల ధృవీకరణ పత్రమును సమర్పించిన యెడల తాజాగా లేదా మరల నూతనంగా పొందిన ధృవీకరణ పత్రము కొరకు తీసుకొని రమ్మని కోరరాదు.
- దరఖాస్తుదారుడు ఎవరైనా కుల ధృవీకరణ పత్రం కొరకు దరఖాస్తు చేసుకొనిన యెడల అట్టి దరఖాస్తును అత్యవసరముగా పరిగణించి తక్షణమే తహశీల్దారు లేదా తత్సమానమైన అధికారి విచారణను చేపట్టి అత్యవసరముగా కుల ధృవీకరణ పత్రంను జారీ చేయుటకు చర్యలు తీసుకోవలెను.
- కుటుంబ సభ్యులకు లేదా తల్లిదండ్రులకు ఇదివరకే కుల ధృవీకరణ పత్రమును కలిగి వున్న యెడల (వారితో గల సంబంధమును పౌర సరఫరాల విభాగము లోని సమాచారమును పరిశీలించవలెను) క్రింది ప్రక్రియను అనుసరించవచ్చు.
- దరఖాస్తును వారి కుటుంబ సభ్యుల ఇ-కెవైసి పూర్తి చేసుకొనిన యెడల తహశీల్దారు విచారణను పూర్తిచేసి ధృవపత్రమును జారీ చేయవచ్చును. ఒకవేళ ఇ-కెవైసి పూర్తి కాని యెడల మొదట గ్రామ సచివాలయం లేదా వార్డ్ సచివాలయం లో ఇ-కెవైసి పూర్తిచేసి ధృవపత్రమును జారీ చేయవచ్చును.



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆధ్వర్యంలో భాగస్వామ్య పద్ధతిలో గ్రామీణ విశ్లేషణ (పిఆర్‌ఎ)




**దళిత** బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్రంలోని దళిత ఆదివాసీల సంక్షేమం, సాధికారత మరియు వారిని మంచి నాయకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత 3 దశాబ్దాలకు పైగా కృషి చేస్తూ ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత, రైతుల ం, మహిళలు మరియు చిన్న పిల్లల ప్రస్తుత స్థితిగతులు తెలుసుకోవాలని, అనంతరం ఆ దిశగా పనిచేయాలని ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల మరియు ప్రకాశం జిల్లాలో భాగస్వామ్య పద్ధతిలో గ్రామీణ విశ్లేషణ– (పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ – పిఆర్ఎ) నిర్వహించింది.

పిఆర్ఎ నిర్వహించడం కొరకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సభ్యులకు 3 రోజులపాటు కన్సల్టెంట్ శ్రీ జగదీష్ గారి ఆధ్వర్యంలో ఆగస్టు నెల 2023 మొదటి వారంలో విజయవాడలోని చిగురు నందు శిక్షణ ఇప్పించిన అనంతరం పైలెట్ స్టడీలో భాగంగా పల్నాడు జిల్లా భట్లూరు గ్రామంలో 3 రోజులపాలు పిఆర్ఎ నిర్వహించి అందులో ప్రాక్టికల్‌గా ఎదురయిన సమస్యలను గుర్తించి అవగాహన పెంచుకున్న తరువాత అన్ని జిల్లా స్థాయిల్లో పూర్తిస్థాయి పిఆర్ఎ డిబిఆర్‌సి సభ్యుల ద్వారా నిర్వహించారు.

పైలెట్ స్టడీ అనంతరం డిబిఆర్‌సి సభ్యులు మొత్తం 6 గ్రూప్స్‌గా జిల్లాకు ఒక టీం చొప్పున ఒక్కొక్క టీం లో ఒక ఫెసిలిటేటర్, ఒక రిపోర్టర్, ఒక అబ్జర్వర్ ఉండగా వాళ్ళపని వాళ్ళు సక్రమంగా నిర్వహించి క్వాలిటీ డేటా సేకరించేలా అందరినీ మానిటరింగ్ చేయడం కొరకు ఒక రిసెర్చర్ మరియు డిబిఆర్‌సి డైరక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తూ మొత్తం 4 విడతలుగా 24 గ్రామాల్లో విజయవంతంగా పిఆర్ఎ నిర్వహించారు.

ఈ పిఆర్ఎ లో ప్రధానంగా 4 అంశాలపై సమాచారాన్ని సేకరించడం జరిగింది.

**1) మహిళలు 2) రైతులు 3) యువతీ యువకులు 4) చిన్న పిల్లలు**



విజయవాడలోని వైఎస్సార్ కాలనీలో పిఆర్ఎ నిర్వహిస్తున్న దృశ్యం

ఏ కారణం లేకుండా నిన్ను ఇతరులు విమర్శిస్తున్నారంటే.. నీవు చేస్తున్న పనిలో విజయం సాధించబోతున్నావన్నమాటే. అకారణంగా ఎదురయ్యే విమర్శ విజయానికి నాంది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

అన్ని జిల్లాల్లో నిర్వహించిన పిఆర్ఎలో మొదటి విడతగా గ్రామంలో ఉన్న కీ ఇంఫార్మెంట్స్ మరియు గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామ సభ్యులతో కలిసి డిబిఆర్‌సి టీం గ్రామం మొత్తం పర్యటించి అక్కడ ఉన్న వనరుల్ని, సదుపాయాలను, అవసరాలను గుర్తించడం స్థానికంగా ఉన్న కొంతమంది వ్యక్తులతో ముఖాముఖి ఇంటర్వ్యూ ద్వారా సమాచారం సేకరించడం, సచివాలయ సిబ్బందితో మాట్లాడి స్థానిక ప్రజల అవసరాలు, సమస్యలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైన అంశాలను గురించి సమాచారాన్ని సేకరించడం, అనంతరం గ్రామంలో ఉన్న మహిళలు, యువకులు మరియు రైతులతో ఎఫ్‌జిడి నిర్వహించి వారి సమస్యలు, అవసరాలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది.

అనంతరం సేకరించిన సమాచారం ఆధారంగా సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్, వెల్త్ ర్యాంకింగ్, సీజనల్ మ్యాప్‌లపై చార్టులను తయారుచేసి అవి సరైన విధంగా ఉన్నాయా లేవా అనేది సంబంధిత గ్రామాల ప్రజల అభిప్రాయాలను సేకరించి వారి సూచనలను పరిగణనలోకి తీసుకొని రిపోర్టులను తయారు చేశారు. ■











**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్** పిఆర్ఎ గురించి ప్రస్తావిస్తూ, డిబిఆర్‌సి దళితుల సాధికారత కొరకు అవసరమైన ప్రణాళికలను రూపొందించి ఆ ప్రణాళికలను సక్రమంగా అమలు చేయుట కొరకు సంబంధిత ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలతో పంచుకోవడం మరియు చర్చించడం వల్ల వారి అభివృద్ధి కొరకు సహాయపడుతుందని, అందుకొరకు డిబిఆర్‌సి నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వ అధికారులకు గ్రామీణ ప్రజలకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సంస్థ కృతజ్ఞతలు తెలుపుతున్నదని అన్నారు. ■

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీసెర్చ్ కోఆర్డినేటర్ డా. ఉమామహేశ్వరరావు** పిఆర్ఎ గురించి మాట్లాడుతూ, డిబిఆర్‌సి టీం చాలా శ్రద్ధతో ఈ కార్యక్రమం పూర్తి చేయడంలో భాగం అయ్యారని, అన్ని జిల్లాలో చాలా సమన్వయంతో సమిష్టిగా విలువైన సమాచారాన్ని సేకరించారని, ఈ అంశాల ఆధారంగా రిపోర్టులను తయారుచేసి ప్రభుత్వ అధికారులకు ఇచ్చి, రిపోర్టుల్లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు డిబిఆర్‌సి పనిచేస్తుందని అన్నారు. ■

# మిచాంగ్ బాధితులకు బాసటగా డిబిఆర్‌సి దళిత బహుజన రిసోర్స్ సెంటర్







**మిచౌంగ్ తుఫాను వల్ల ప్రకాశం, బాపట్ల, కృష్ణా, గుంటూరు, ఏలూరు, విశాఖ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వేస్ట్ పిక్కర్లు, సంచార జాతులవారు నివశిస్తున్న ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురు గాలులుతో కొన్ని ప్రాంతాల్లో పూరి గుడిసెలు నేలకూలాయి. వేస్ట్ పిక్కర్లు, సంచార జాతులవారు వారికి వున్న నివాసాలను కోల్పోయారు. తిండి లేక పిల్లలు, పెద్దలు అల్లాడిపోయారు. ఈ భయంకర పరిస్థితుల నుండి వారికి చేయూత అందించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సత్వర అవసరార్ధం టార్పాలిన్ పట్టాలు, నిత్యావసర వస్తువుల కిట్‌లను అందించారు.**

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఇలాంటి పరిస్థితుల్లో ఆపదలో ఉన్నవారు డిబిఆర్‌సి పనిచేసే జిల్లాల్లో తమ సిబ్బందిని సంప్రదిస్తే వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని డిబిఆర్‌సి డైరక్టర్ దేవకుమార్ తుఫాను బాధితులను గురించి సందేశం ఇచ్చారు. తెలిపారు. ప్రోగ్రాం మేనేజర్ శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ, దళిత ఆదివాసీలు ఇంకా సరైన చదువులు లేక, సరైన స్థిర నివాసం లేక, మంచి ఆరోగ్య సదుపాయాలు పొందక ఇబ్బంది పడుతున్నారని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేందుకు డిబిఆర్‌సి సంస్థ ప్రయత్నం చేస్తుందని అన్నారు.

డా. రమణమూర్తి మాట్లాడుతూ, స్థిర నివాసం లేక, ఉన్న చిన్నపాటి స్థావరాలు




కూడా వర్షాలకు కోల్పోవడం చాలా బాధాకరమని, అటువంటి వారికి డిబిఆర్‌సి తోడుగా ఉంటుందని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ, డేరాల్లో నివసిస్తూ నష్టపోయిన 40 కుటుంబాలకు డిబిఆర్‌సి ద్వారా టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, భవిష్యత్తులో బేడ బుడగజంగాల వారికి డిబిఆర్‌సి అండగా నిలుస్తుందని తెలిపారు. ఏరియా కోఆర్డినేటర్లు యం.వెంకటరమణ, జి.కోటిరత్నం మరియు సిటీ కోఆర్డినేటర్ వేణు పాల్గొన్నారు.

**పల్నాడు జిల్లా నరసరావుపేట** లోని యల్లమంద గ్రామంలో నివసిస్తున్న బేడ బుడగజంగాల వారికి డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఉచిత టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో





ముఖ్య అతిథులుగా డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్, బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ డా. రమణమూర్తి పాల్గొన్నారు. అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ చాలాకాలం నుంచి దేరాలలో నివసిస్తున్నవారు మిచాంగ్ తుఫాను కారణంగా తమ నివాస స్థావరాలు కోల్పోయి నిరాశ్రయులుగా ఉన్నారని, వారు ఎటువంటి నష్టపరిహారాన్ని కూడా అందుకోలేకపోయారని, వారి సమస్యలను డిబిఆర్‌సి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**విశాఖపట్నం**లోని సెయింట్ కాలనీ, వడ్లపూడి, మింది, కంచరపాలెం, గాంధీ నగర్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మిచాంగ్ తుఫానుకు గురైన కుటుంబాలకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సిపి కన్వీనర్ సురేష్, సచివాలయం సిబ్బంది, డిబిఆర్‌సి ఫీల్డ్ కోఆర్డినేటర్ నిఖిల, కమ్యూనిటీ మొబిలైజర్ అజయ్‌కుమార్, ధనలక్ష్మి, వాలంటీర్ పద్మజ పాల్గొన్నారు. వైఎస్సార్‌సిపి కన్వీనర్ సురేష్ గారు డిబిఆర్‌సి సంస్థ చేస్తున్న పనులు చాలా బాగున్నాయి అని, కమ్యూనిటి కూడా సంస్థ వారికి సహకరించాలి అని అన్నారు.

**ప్రకాశం జిల్లా** తాళ్లూరు మండలం, దర్శి, కురిచేడు పరిసర గ్రామాలలోని యానాది కుటుంబాలకు రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో టార్పాలిన్ పట్టాలు, దుప్పట్లు, చీరలు, పిల్లలకు కిసాన్ ఎనర్జీ డ్రింక్ పంపిణీ చేయడం జరిగింది.

కోటేశ్వరరావుగారు మాట్లడుతూ, బడుగు బలహీన వర్గాల ప్రజలకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ తోడుగా ఉంటుందని, వారికోసం నిరంతరం పనిచేస్తుందని, వారు ఆపదలో ఉన్నప్పుడు అక్కున చేర్చుకుంటుందని అన్నారు. ఏరియా కోఆర్డినేటర్లు వెంకట్రావు, నాగమణి, సిటీ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు మరియు స్థానిక ప్రజలు, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఏలూరు**లోని వివిధ ప్రాంతాల్లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెప్మా పిడి ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, అత్యంత పేదవారిని గుర్తించి వారి అభివృద్ధి కొరకు పనిచేస్తున్న డిబిఆర్‌సిని అభినందిస్తున్నానని, వారుచేసే ప్రతి పనిలో భాగం అవుతానని తెలిపారు. దెందులూరు మండలం సిగవరం ఎస్టీ యానాది 15 కుటుంబాలకు టార్పాలిన్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో సింగవరం సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత గారు పాల్గొని అందించారు. జిల్లా ప్రతినిధి సింగవరపు జ్యోతి గారు మాట్లాడుతూ, తుఫాను కారణంగా ఇళ్ళు కోల్పోయిన వారికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సహాయం అందిస్తుందని, అందులో భాగంగానే మొదటిగా టార్పాలిన్ పట్టాలు అందిస్తున్నామని తెలిపారు. ఏరియా కోఆర్డినేటర్ ఝాన్సీ గారు మాట్లాడుతూ, ప్రతి పేదవారు అభివృద్ధి చెందాలని, వారికి అపద వచ్చినప్పుడు







దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

డిబిఆర్‌సి తోడుగా ఉంటుందని తెలిపారు. సిటీ కోఆర్డినేటర్ భలే సురేష్ గారు మాట్లాడుతూ, మిచాంగ్ తుఫాను వల్ల ఇల్లు పాడైపోయినవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అటువంటివారికి టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేశామని అన్నారు.

**ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉమెన్ పోలీస్ సి. హెచ్. శిరీష గారు, వైఎస్సార్‌సిపి నాయకులు పి. కనకరాజు గారు, కె. సురేష్ గారు, జి. పల్లంరాజు గారు, కమ్యూనిటీ సభ్యులు జ్యోతి గారు, దుర్గారావు గారు పాల్గొన్నారు.** ■



# ఆపన్నులకు అండగా డిబిఆర్‌సి

**ఇటీవల** మిచాంగ్ తుఫాను ప్రభావ నేపథ్యంలో ఇళ్లల్లోకి వర్షపు నీరు వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురైన అభాగ్యులకు సహాయంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆదుకొని అండగా ఉంటుందని డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ అన్నారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో బాధితులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. బాపట్ల జిల్లా, చీరాల పట్టణంలోని విఠల్ నగం, రోశయ్య కాలనీ, ఈపురుపాలెం ప్రాంతాల్లో ఎంపిక చేసిన 100 కుటుంబాలకు ఇంటికి రూ. 4 వేలు చొప్పున నగదు బదిలీ బ్యాంకు ఖాతాల ద్వారా జమ చేసినట్లు తెలిపారు. డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్‌దాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిబిఆర్‌సి డా. బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేస్తుందని అన్నారు. ప్రజలందరికీ సమానమైన హక్కులు ఉండాలని కాంక్షిస్తుందని తెలిపారు. మిచాంగ్ తుఫాన్ తీరప్రాంతాల్లో వారిని కష్టాల పాలు చేసిందని అన్నారు. వేస్ట్ పిక్కర్లు, సంచార జాతులు, అణగారిన వర్గాల ప్రజలు మరింత ఇబ్బందులను ఎదురోవాల్సి వచ్చిందని అన్నారు. నగదు బదిలీకి తోడ్పాటును అందించిన క్రిస్టియన్ ఎయిడ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి ప్రోగ్రాం మేనేజర్ చుక్కా శామ్యూల్ అనిల్ కుమార్, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ డా. బి. రమణమూర్తి, డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ డి. కోటేశ్వరరావు, ఏరియా కోఆర్డినేటర్లుపి. వీరయ్య, శ్రీలత, ధనరాజ్, కాలనీ పెద్దలు, జానీభాష, వంశీ, వీరన్, సురేష్, మణి, విజయ్, ఏకలక్ష్మి, కావేరి పాల్గొన్నారు. ■





# యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, అవకాశాలు-సవాళ్ళపై జిల్లాస్థాయి సదస్సులు

## నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

**– అల్లడి దేవకుమార్, డైరక్టర్, డిబిఆర్‌సి**

**దేశంలో, రాష్ట్రాలలో రోజురోజుకీ యువతీ యువకులు నిరుద్యోగులుగా మారుతున్నారని, ప్రభుత్వం మరియు ప్రైవేటు సంస్థలు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని డిబిఆర్‌సి డైరక్టర్ శ్రీ అల్లడి దేవకుమార్ అభిప్రాయపడ్డారు. ఏలూరు, పల్నాడు జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, ఉపాధి అవకాశాలు లేక యువత రోజువారీ కూలీలుగా మారుతున్నారని, ప్రభుత్వాలు మరియు ఇతర సంస్థలు అందిస్తున్న ఉచిత శిక్షణలను పొంది వాటి ద్వారా అభివృద్ధి చెందాలని కోరారు.**

**ఏలూరులో** నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశం ఎన్.ఆర్. లేడీస్‌క్లబ్ నందు సింగవరపు జ్యోతి గారి అధ్యక్షతన యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు-సవాళ్ళుపై జిల్లా సదస్సు జరగగా, ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ యువతకు నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, వివిధ రకాల వృత్తి కోర్సుల్లో నైపుణ్యం సంపాదించుకుని ఉద్యోగాలు పొందాలని చెప్పారు. DDUGKY డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్, కె. పార్ధసారధి మాట్లాడుతూ యువతకు ఉద్యోగం మరియు ఉపాధి చాలా అవసరమని, అది కుటుంబాన్ని పోషించడంతోపాటు తన కాళ్ళమీద తాను నిలబడి అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లా పరిశ్రమల ఎ.డి. సుమధురవాణి మాట్లాడుతూ జిల్లా పరిశ్రమల నుంచి వివిధ రకాల వృత్తులకు ప్రోత్సాహం ఉందని, వాటిపై అవగాహనను పెంచుకుని ప్రభుత్వం అందించు రుణాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీల నుండి 60 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రభుత్వ టెట్ కాలేజ్ ప్రిన్సిపల్ జి. ప్రేమజ్యోతి, గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ఫాకల్టీ డి. శిరోమణి, డిబిఆర్‌సి సిబ్బంది జి. ఝాన్సీరాణి, బి. సురేష్ పాల్గొన్నారు.

**బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంలో** వైఎస్సార్ క్రాంతిపధం కార్యాలయం నందు యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, అవకాశాల ు-సవాళ్ళపై జిల్లాస్థాయి సదస్సు నిర్వహించగా జిల్లా పరిశ్రమల శాఖ, స్కిల్‌హబ్ సెంటర్ ప్రతినిధులు, వివిధ ప్రాంతాల్లోని యువతీ, యువకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ, యువతీ, యువకులు గ్రామాలలో ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో డిబిఆర్‌సి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ పులివీరయ్య, భగవాన్‌దాస్ మొదలైనవారు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లాలో** నిర్వహించిన సదస్సులో డిఐసి జనరల్ మేనేజర్ మదన్ మోహన్‌శెట్టి, ఎపిఎఫ్‌పిఎస్ (ఎమ్ఐఎస్) మేనేజర్ జనార్ధనరావు, ఆర్‌ఎస్ఇటిఐ డైరక్టర్ జి.బి. కుమార్, జెఎస్ఎస్ ఇంఛార్జి డైరక్టర్ పి. వెంకటేశ్వర్లు, ఎంటర్‌ప్రెన్యూర్ కె. పావని, డిబిఆర్‌సి ట్రైనింగ్ కోర్డినేటర్ హేమలత, రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, డిబిఆర్‌సి సిబ్బంది రమేష్, రవితేజ, నిర్మల, రాజశేఖర్, ప్రదం సంస్థ ప్రతినిధి సాంబశివరావు, జిల్లాలోని వివిధ మండలాల నుండి యువతీ యువకులు పాల్గొన్నారు. ■






నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్


ప్రకాశం
యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి
అవకాశాలు - సవాళ్ళపై


ఏలూరు
అవకాశాలు - సవాళ్ళపై
జిల్లా సదస్సు


నరసరావుపేట
ఉపాధి, నైపుణ్యాభివృద్ధి
శాలు - సవాళ్ళపై
జిల్లా సదస్సు

**సక్సెస్ స్టోరి**



## వలల సాయంతో చేపలుపట్టి ఎక్కువ ఆదాయాన్ని పొందుతున్న వేస్ట్ పిక్కర్లు

**మేము ఏలూరు శివారు**లో ఎంతో కాలంగా నివాసం ఉంటున్నాము. రోడ్లు మీద చెత్తాచెదారాన్ని పోగుచేసుకొని వాటిని అమ్మడం, నదుల వెంబట, కాల్వల్లో చేపలు పట్టి అమ్ముకుని జీవనాన్ని సాగిస్తున్నాము. చాలీచాలని ఆదాయంతో బ్రతుకుతూ వలలు కూడా కొనలేని స్థితిలో ఉన్నాము. మా ఆర్థిక పరిస్థితి మెరుగవ్వాలంటే చేపలు పట్టడానికి వలలను ఉపయోగిస్తే ఎక్కువ ఆదాయం పొంది తద్వారా కుటుంబ స్థితిగతులు మారతాయని భావించి, డిబిఆర్‌సి ప్రతినిధి సురేష్‌ని సంప్రదించగా, వారు సహాయపడతామని తెలిపారు. మాకు చేపలు పట్టుకోవడానికి అవసరమైన వలలను డిబిఆర్‌సి అందించింది. ప్రస్తుతం మేము వేస్ట్ పిక్కర్లుగా కాకుండా, మా కాళ్ళమీద మేము నిలబడుతూ, సంతోషంగా ఉన్నాము. గతంలో వేస్ట్‌పిక్కింగ్ చేయడం వల్ల ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న అనుభవాల దృష్ట్యా ప్రత్యామ్నాయ జీవనం వల్ల గౌరవంగా బ్రతుకుతున్నాము. ఏలూరు డిబిఆర్‌సి సభ్యులు బి. సురేష్, వాలంటీర్లు మాకు వెన్నుదన్నుగా ఉండడం వల్లే సంతోషంగా ఉన్నాము. మా అభివృద్ధి కొరకు సహాయం చేసిన డిబిఆర్‌సికి ప్రత్యేక ధన్యవాదాలు. ■

## వేస్ట్ పిక్కర్లు మరియు సంచార జాతులకు మలేరియా వ్యాధిపై అవగాహనా సదస్సు



**గుంటూరు, అరండల్‌పేట** లోని ఎస్సీ, ఎస్టీ రైల్వే భవనంలో వేస్ట్ పిక్కర్లు మరియ సంచార జాతులకు ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మలేరియా అసిస్టెంట్ ఆఫీసర్ నాయక్ పాల్గొని, మలేరియా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్యం వచ్చినప్పుడు వెంటనే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళాలని సూచించారు. డిబిఆర్‌సి ప్రోగ్రాం మేనేజర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ, మనం నివసించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు ప్రసన్నలక్ష్మి, ధనలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మేఘన, డిబిఆర్‌సి రీసెర్చ్ బృందం పావని, హేమంత్, సభ్యులు రవితేజ, రాజశేఖర్, వడ్డేశ్వరం మరియు డంపింగ్ యార్డ్ ప్రాంతాల్లోని వేస్ట్‌పిక్కర్లు సుమారు 50 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ■



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా|| బి. ఆర్. అంబేద్కర్

# సఫాయి కర్మచారులకు పథకాలు, నిధులు అందాలి



**సఫాయి కర్మచారులకు ప్రభుత్వ పథకాలు, నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్. శివశంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్సి) ఆర్థిక సహకారంతో పది మంది సఫాయి కర్మచారులకు బల్లబండ్లు పంపిణీ చేశారు.** సఫాయి కర్మచారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఎస్సీ, ఎస్టీల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, నిధులు వీరికి అందే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కుటుంబాల పూర్తి సమాచారం సేకరించి సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. డిబిఆర్సి ఉచితంగా ఇచ్చిన బండ్లను చెత్తను సేకరించడానికే కాకుండా ప్రత్యామ్నాయ జీవనోపాదులకు ఉపయోగించాలని సూచించారు. ఆరోగ్యాన్ని పాడుచేసే వృత్తిని మానుకుని గౌరవప్రదమైన వృత్తులను చేపట్టాల న్నారు. వీరికోసం కృషి చేస్తున్న డిబిఆర్సి డైరెక్టర్ అల్లడి దేవకుమార్, ప్రాజక్టు మేనేజర్ శామ్యూల్ అనిల్‌కుమార్‌లను కలెక్టర్ అభినందించారు.

అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సఫాయి కర్మచారులకు డిబిఆర్సి నిర్వహిస్తున్న ఆరోగ్య, పరిశుభ్రత, సంక్షేమ పథకాలపై సదస్సులు, ప్రత్యామ్నాయ జీవనోపాదులపై శిక్షణ తరగతులు, వారి పిల్లల విద్య కోసం అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లు వంటి వివిధ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సహాయ సహకారాలు కూడా వీరికి అందేవిధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ప్రాజెక్టు మేనేజర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ గుంటూరులోని నాయుడుపేటలో ఉన్న సఫాయి కర్మచారుల పిల్లల విద్య కోసం ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఇటువంటివారు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను పొందేందుకు కావలసిన గుర్తింపు కార్డులు పొందే విషయంలో కూడా సహకరిస్తామన్నారు. వీరి పిల్లలు చెత్తను సేకరించే వృత్తికి వెళ్ళకుండా బాల్య వివాహాలు చేసుకోకుండా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చేర్పిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ బాలు నాయక్, రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, సిటీ కోఆర్డినేటర్ వేణు పాల్గొన్నారు. ■

# వేస్ట్ పిక్కర్లకు, సంచార జాతులకు ఆర్థికంగా ఎదగటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడటమే కాకుండా కనీసం మనుషులుగా కూడా గుర్తించని వేస్ట్ పిక్కర్లు, సంచార జాతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని డిబిఆర్సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ అన్నారు. గుంటూరు లోని డిబిఆర్సి సంస్థ ఆఫీసు నందు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేస్ట్ పిక్కర్లు, సంచార జాతులకు బల్ల బండ్లు పంపిణీ కార్యక్రమం స్థానిక ఫెడరల్ బ్యాంకు వారి సహకారంతో నిర్వహించారు.** దేవకుమార్ మాట్లాడుతూ, గత 5 సంవత్సరాల నుండి ఈ జాతుల సంక్షేమం కొరకు పనిచేస్తున్నామని, వారి పిల్లలకు విద్యను అందిస్తూ, వారు చేస్తున్న అపరిశుభ్ర పనుల వల్ల సమాజం చేత నీచంగా చూడబడటం వల్ల వారి స్వీయ ఆత్మగౌరవం దెబ్బతింటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి ప్రోగ్రాం మేనేజర్ శామ్యూల్ అనిల్‌కుమార్, ఫెడరల్ బ్యాంకు రీజనల్ మేనేజర్ గోపీకృష్ణ, పావని మరియు డిబిఆర్సి ప్రతినిధులు పాల్గొన్నారు. ■

కేస్ స్టడీ

# వలస కార్మికుడిని ఆదుకున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్

**నేను గత సంవత్సరం నవంబర్-2023లో పని నిమిత్తం ఛత్తీస్‌గఢ్ నుండి రాజమండ్రి సమీపంలోని గోకవరం కుటుంబ సమేతంగా వచ్చాను.** కమ్మరి కృష్ణ ఇటుకరాయి బట్టీలో పనికి చేరగా యజమాని రవి నాతో మరియు నా భార్యతో చెడుగా ప్రవర్తించడం మొదలు పెట్టాడు. ప్రశ్నించినందుకు నాకు పని కల్పించకపోగా, చేసిన పనికి కూడా డబ్బులు ఇవ్వలేదు. నేను వేరే ప్రాంతానికి పనికి వెళ్ళాలన్నా వెళ్ళనిచ్చేవాడు కాదు. నాకు ఇక్కడ తెలిసినవాళ్ళు లేక, సహాయం చేసేవారు తెలియక నేను, నా భార్య, పిల్లల ం ఎంతో మానసిక వేదనకు గురయ్యాము. ఊరికి తిరిగి వెళ్ళాలన్నా చేతిలో కనీసం ఒక్క రూపాయి కూడా లేదు. ఏమి చెయ్యాలో తెలియక అవస్థలు పడుతున్న సందర్భంలో వేరే వారి ద్వారా జనవరి, 18 2024న డిబిఆర్‌సి సభ్యులను సంప్రదించి నా పరిస్థితిని వివరించగా వారి సహకారంతో వెంటనే రాజమండ్రిలోని కార్మిక శాఖను సంప్రదించాను. వారి ద్వారా మా యజమానిపై కేసుపెట్టి మాకు అండగా నిలిచారు.

అనంతరం, మేము అక్కడ నుండి మా సొంత ఊరికి వెళ్ళటం కొరకు 3000/-లు చార్జీల నిమిత్తం మా ఓనర్ నుండి ఇప్పించారు. నేను మా కుటుంబంతో మా సొంత రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్నాము అంటే అందుకు డిబిఆర్‌సి & ఐఎల్‌ఎల్ వారి సహకారంవల్లే. మా జీవితాంతం మేము ఈ సంస్థలకు రుణపడి ఉంటాము. ■

**- శ్రీ చంద్రకుమార్ బంజారా,** ఛత్తీస్‌గఢ్

## డిబిఆర్‌సి, ఐఎల్‌ఎల్ ఆధ్వర్యంలో వలస కార్మికులకు అవగాహన ప్రచారోద్యమం

**డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఇండియా లేబర్‌లైన్ గుంటూరు, విజయవాడలలో వలస కార్మికులకు వారి హక్కులపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో స్థానిక లేబర్ శాఖ వారి సహకారంతో ప్రచారం నిర్వహించారు.**

గుంటూరులో 3 లేబర్ అడ్డాలు, 18 నివాస ప్రాంతాలు, 4 భవన నిర్మాణ ప్రాంతాలు, మిర్చి యార్డు, ఆటోనగర్, కాటన్‌మిల్స్ మొదలైన ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించగా డిప్యూటీ లేబర్ కమీషనర్ శ్రీమతి ఎ. గాయత్రి దేవి గారు, లాడ్జ్ సెంటర్‌లో జెండావూపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్మికుడు తమ హక్కుల్ని పొందాలని, ఎవరూ తమ హక్కుల్ని కోల్పోవద్దని, ఏదైనా సమస్య ఉంటే లేబర్ శాఖకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని లేదా



డిబిఆర్‌సి లేదా ఐఎల్‌ఎల్‌ను సమస్య పరిష్కారం కొరకు సంప్రదిస్తే, ఆ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటి కమిషనర్ శ్రీమతి ఎ. ఆశరాణి పాల్గొని మాట్లాడుతూ, వలస కార్మికులు ఎక్కువమంది చాలా అసమానతలకు గురవుతున్నారని, కాని ఆ సమస్యను పరిష్కరించుకోలేక, అధికారులకు చెప్పడం తెలియకపోవడం మొదలైన కారణాల వల్ల వారు మానసికంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని, వారికి కార్మిక శాఖ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడకుండా మా దృష్టికి సమస్యను తెస్తే వాటి పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్లు కిశోర్, రాజేష్, ఇతర అధికారులు పాల్గొనగా డిబిఆర్‌సి ఐఎల్‌ఎల్ సభ్యులు మాధవ్, ఈశ్వర్, సురేష్ పాల్గొన్నారు. ■



జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# అడ్వకసీ ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి దళిత, గిరిజన సమస్యలు

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్రంలోని దళిత బహుజనుల అభివృద్ధికి కృషి చేస్తూ వారు క్షేత్రస్థాయిలో ఎదుర్కొన్న సమస్యల్ని వివిధ ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చింది. దీని ప్రధాన లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం-2013 సమర్ధవంతంగా అమలు జరిగేలా సంబంధిత శాఖలకు వినతి పత్రాలు ఇస్తూ దళిత ఆదివాసీల అభివృద్ధి కొరకు పాటుపడడం. రాష్ట్రంలోని ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం మరియు విశాఖపట్నం జిల్లాల్లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మరియు దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు సంయుక్తంగా వివిధ శాఖల అధికారులను ప్రత్యక్షంగా కలిసి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరాయంగా ప్రయత్నం చేస్తున్నారు.



సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరి శ్రీ హర్షవర్ధన్, ఐ.ఎ.ఎస్.



స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎమ్.డి. శ్రీ గంధం చంద్రుడు, ఐ.ఎ.ఎస్.



గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ఐ.ఎ.ఎస్.



శ్రీ జయప్రకాశ్, డిప్యూటి డైరక్టర్, సోషల్ వెల్ఫేర్, ఏలూరు.



డి.ఆర్.డి.ఎ. డిపిఎం., శ్రీ లక్ష్మణాచారి, బాపట్ల



హ్యాండ్‌లూమ్స్ & టెక్స్‌టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరి,
శ్రీమతి కె. సునీత, ఐ.ఎ.ఎస్.

# నక్కల వారికి స్వయం ఉపాధి కొరకు ఆర్థిక సహాయం అందించిన గిరిజన సంక్షేమ శాఖ మరియు దళిత బహుజన రిసోర్స్ సెంటర్







**సంచార జాతులకు చెందిన ప్రజల చిరు వ్యాపారాల అభివృద్ధికి ప్రభుత్వం సహాయ సహకారాలను అందిస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీ డిల్లీరావు అన్నారు. విజయవాడ లోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో డిబిఆర్‌సి సహకారంతో 21 మంది గిరిజన తెగకు చెందిన నక్కల వారికి వివిధ యూనిట్లను పంపిణీ చేశారు.**

విజయవాడ నగరం లోని ఆర్.ఆర్. పేటలో నివాసం ఉంటున్న నక్కల వారికి స్వయం ఉపాధి కొరకు 21 మందికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కలెక్టర్ డిల్లీరావు వీరి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం కొరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు, అనంతరం ట్రైకార్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారి సహకారంతో వారికి పూసల మరియు ప్లాస్టిక్ వస్తువులు అమ్ముకోవడం కొరకు ఆర్థిక సహాయం అందించారు. ఇందులో భాగంగా ట్రైకార్ రూ॥ 12,000/-, డిబిఆర్‌సి రూ. 6,000/- మరియు లబ్ధిదారులు రూ. 2,000/- మొత్తం 21 మందికి రూ॥ 4,20,000/-లు అందించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ కనీసం సమాజంలో గుర్తింపులేని వారిని వారి అవసరాన్ని గుర్తించి వారి అభివృద్ధి కొరకు ప్రయత్నం చేస్తున్న డిబిఆర్‌సి కృషి అభినందనీయం అని, వీరికి ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించుటకు తమవంతు కృషి చేస్తామని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా డిబిఆర్‌సి చేస్తున్న సామాజిక కార్యక్రమాలను చూస్తున్నామని, అత్యంత దుర్భర జీవితాలు అనుభవిస్తున్న వారి సాధికారత కొరకు పనిచేయడం చాలా గొప్ప ఆలోచన అని ఈ కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తానని అవసరమైన సహాయం అందిస్తానని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డిబిఆర్‌సి ఫైనాన్స్ మేనేజర్ జె.నాగలక్ష్మి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ మహిళలు మరియు చిన్న పిల్లల సాధికారత కొరకు డిబిఆర్‌సి నిరంతరం పని చేస్తుందని, విజయవాడ పరిసర ప్రాంతాల్లో సుమారు 400 కుటుంబాలతో ప్రత్యక్షంగా వారితో కలిసి పని చేస్తున్నామని, వారిలో ప్రధానంగా వేస్ట్ పిక్కర్లు, నక్కలవారు ఉన్నారని అన్నారు. వీళ్ళ సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందరికీ చేరడం లేదని అలాంటి వారిని గుర్తించి అవి అందేలా తాము పని చేస్తున్నామని వివరించారు.

డిటిఎబ్ల్యుఒ రుక్మందయ్య మాట్లాడుతూ, అత్యంత దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్న గిరిజనులను గుర్తించి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ, అత్యంత పేదరికంలో ఉండి ఏ సదుపాయాలు కూడా లేని వారిని గుర్తించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవడం, ఆ సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నం చేయడం చాలా కష్టం అని, కానీ స్థానిక జిల్లా అధికారుల ప్రోత్సాహం వల్లే ఇది సాధ్యం అయ్యిందని, ఇంతటి మంచి పనికి మొదటి నుండి వెన్నుదన్నుగా ఉన్న డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ మరియు జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిబిఆర్‌సి జిల్లా సభ్యులు మొదలైన వారు పాల్గొన్నారు. ■



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

## సాధన ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమే – అల్లడి దేవకుమార్, డైరక్టర్, డిబిఆర్‌సి



గ్రూప్–2 ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఆశావహులతో మాట్లాడుతున్న దేవకుమార్

**బాపట్ల జిల్లా, చీరాల లోని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల నందు డిబిఆర్‌సి మరియు ఇతర ప్రజా సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన గ్రూప్–2 ఉచిత శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ నిరోద్యగ యువతీ యువకులు జీవితంలో స్థిరపడటానికి సాధన ద్వారా తమ లక్ష్యాలను చేరుకోవచ్చు అని విద్యార్థులకు తెలిపారు.**

సమాజ అభివృద్ధిని, ఆ సమాజంలోని మహిళా అభివృద్ధితోనే లెక్కిస్తానని అన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటలను ఆయన గుర్తుచేశారు. మహిళలు చదువుకొని ప్రయోజకురాలు అయినప్పుడే ఈ సమాజం, కుటుంబం వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ శిక్షణా తరగతులకు హాజరైన వారంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

గత ఫిబ్రవరి 7వ తేదీ నుండి నిర్విరామంగా సాగిన ఈ శిక్షణా తరగతులకు ప్రతి రోజూ 100 మంది గ్రూప్–2 ఆశావహ అభ్యర్థులు హాజరవ్వగా రాష్ట్రంలో ప్రఖ్యాతి గడించిన అధ్యాపక బృందంతో ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతుల నిర్వాహకులు పి. జయశీలరావు మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకూర్చి ఈ శిక్షణా తరగతులు నిర్వహించిన కళాశాల యాజమాన్య అధ్యాపక సిబ్బందిని మరియు ప్రజా సంఘాలను అభినందించారు. సాధన ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమేనని అన్నారు. యువత మంచి నడవడిక, సరైన ప్రణాళిక కలిగినప్పుడు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకుంటారని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగంలో కేవలం రెండు శాతం మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని ఎంతో కఠినమైన సాధన ద్వారా సిద్ధపడిన వారికే ఆ రెండు శాతం మందిలో అవకాశం ఉంటుందనే విషయాన్ని గుర్తుచేశారు. శిక్షణ తరగతులకు హాజరైన వారిలో మహిళలు ఎక్కువగా ఉండడాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీ రాయుడు రవికుమార్ మాట్లాడుతూ చీరాల పరిసర ప్రాంతాల అభ్యర్థుల ప్రయోజనాల కోసం ఉచిత శిక్షణా తరగతులు కొనసాగిస్తున్న సెయింట్ మార్క్స్ కళాశాల సిబ్బందిని కొనియాడారు. అభ్యర్థులు పరీక్షల్లో పాటించాల్సిన మెలకువలను వారికి తెలియజేశారు. శిక్షణ తరగతుల నిర్వాహకులు ఎయిడెడ్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ చీరాల ప్రాంత అభ్యర్థుల ప్రయోజనం కోసం ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణకు హాజరైన అభ్యర్థులు ఎంతో క్రమశిక్షణతో వీటిని విజయవంతం చేశారని అన్నారు.

**ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ బాబూరావు, డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్ దాస్, ఎజ్రా, వి. ఐజాక్, దేవిడ్ కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.** ■

# వేస్ట్ పిక్కర్ల ఆర్థికాభివృద్ధి కొరకు వేస్ట్ పిక్కర్స్ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్, స్క్రాప్ షాప్ ఏర్పాటు



దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గత 7 సంవత్సరాలుగా వేస్ట్ పిక్కర్ల సాధికారత కొరకు నిర్విరామంగా కృషి చేస్తోంది. ఎన్నో వ్యయ ప్రయాసల తర్వాత వేస్ట్ పిక్కర్ల కొరకు వేస్ట్ పిక్కర్స్ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ ను వేస్ట్ పిక్కర్లు సమష్టిగా వారి అభిప్రాయాలను పంచుకుంటూ వారే సభ్యులుగా వారు నాయకత్వం వహిస్తూ ఈ సొసైటీని కొనసాగిస్తున్నారు. అనంతరం, వేస్ట్‌పిక్కర్లు మరియు డిబిఆర్‌సి సహకారంతో స్క్రాప్ షాప్‌ను ఏర్పాటు చేశారు. దీని ముఖ్య ఉద్దేశ్యం చదువు లేని కారణంగా వేస్ట్ పిక్కర్లు దళారుల మాయ మాటలకు, స్క్రాప్ డీలర్ల మోసాలకు గురవుతూ నష్టపోతున్నారు. వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం పొందలేక కుటుంబం ఆర్థిక భారాన్ని మోయలేక పోతున్నారు. ఇది గ్రహించిన డిబిఆర్‌సి స్క్రాప్ షాపు ఏర్పాటుకు సహకరించి, కోఆపరేటివ్‌కు అవసరమయిన సహాయ సహకారాలను అందిస్తూ, మార్కెట్ రేటు కన్నా ఎక్కువ ధరను వేస్ట్ పిక్కర్లకు చెల్లిస్తూ, లాభార్జన లేకుండా వేస్ట్ పిక్కర్ల అభివృద్ధే ధ్యేయంగా స్క్రాప్ షాప్‌ను దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు.



### కోఆపరేటివ్‌లో సభ్యత్వానికి అర్హతలు

- చెత్త కాగితాలు, ప్లాస్టిక్, అట్టపెట్టెలు, ఇనుము మరియు ఇతర వ్యర్థాలను సేకరించి జీవించే వేస్ట్ పిక్కర్స్ (ర్యాగ్ పిక్కర్స్)
- ఏ వేస్ట్ పిక్కర్ అయినా ఈ సహకార సంఘంలో సభ్యత్వం పొందుటకు రూ. 100 సభ్యత్వ రుసుముగా చెల్లించాలి.

### కోఆపరేటివ్ ఉపయోగాలు

- సభ్యులకు ఆరోగ్యం, విద్యాభివృద్ధి గూర్చి అవగాహన కల్పించి, వివిధ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేస్తుంది.
- సభ్యులలో నాయకత్వ లక్షణాలు మెరుగుపరచుటకు తోడ్పడుతుంది.
- ప్రభుత్వ మరియు ఇతర సంస్థలతో సత్సంబంధాలను పెంపొందించుటకు కృషి చేస్తుంది.
- స్వచ్ఛంధ పొదుపు సదుపాయం కల్పిస్తుంది.
- సభ్యుల ఆదాయాభివృద్ధికి సరైన హామీతో స్వల్ప మరియు దీర్ఘ కాలిక ఋణాలు అందిస్తుంది.
- ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై సభ్యులకు అవగాహన కల్పిస్తుంది.
- సభ్యులకు కొలతలు, తూనికలను గూర్చి అవగాహన కల్పిస్తుంది.
- వేస్ట్ పిక్కర్ సేకరించిన వస్తువులను కొనుగోలు చేస్తుంది.
- వేస్ట్ పిక్కర్ల ఆదాయాభివృద్ధి కొరకు, వారికి మూడు చక్రాల బండ్లను సబ్సిడీ రేట్లకు అందజేస్తుంది. దీని ద్వారా ఎక్కువ దూరం ప్రయాణించచడానికి ఎక్కువ సరుకును సేకరించడానికి

ఉపయోగపడుతుంది. అలాగే వేస్టు దొరకని సమయంలో ఇతర పనులు చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది.

**వేస్ట్ పిక్కర్ల ఆదాయాన్ని మెరుగుపర్చడానికి సొసైటి ఆధ్వర్యంలో డిబిఆర్‌సి సహకారంతో వ్యర్థాల నిర్వహణ కేంద్రం**

**స్క్రాప్ షాప్ ప్రధాన లక్ష్యం**

- చెత్త ఏరుకుని జీవించేవారి సామాజిక మరియు ఆర్థికాభివృద్ధి కొరకు కృషి చేయడం
- గుంటూరు మరియు ఆయా పరిసర ప్రాంతాలలో ఉన్న స్క్రాప్ షాప్‌లు చెల్లించే ధరకన్నా 10% అధిక ధరను చెల్లించి వస్తువులను కొనుగోలు చేయడం.
- చెత్త ఎక్కువ మొత్తంలో ఉండి రవాణా చేయలేని వారివద్దకు ఆటో వెళ్ళి వారి సరుకుని అక్కడే కొని డబ్బులు చెల్లిస్తుంది.
- దీనిద్వారా వేస్ట్ పిక్కర్లకు శారీరక మానసిక శ్రమ తగ్గించడంతోపాటు రవాణా ఖర్చులు మిగులుతాయి. ■

## గుంటూరు నగరం మరియు పరిసర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి

**మీకు ఉపయోగపడని వస్తువులను ఇవ్వండి.. వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికి సహకరించండి**

మీ ఇంట్లోని పనికిరాని కాగితాలు, ప్లాస్టిక్, గాజు మెటల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, వస్త్రాలు, ఫర్నిచర్, ఉపకరణాలు, పుస్తకాలు, బొమ్మలు, గృహాలంకరణ వ్యర్థాలను విరాళంగా ఇవ్వండి. మీరిచ్చే విరాళాలు రోడ్డుమీద దొరికే చిత్తు కాగితాలు, ఇతర పనికిరాని వస్తువులు సేకరించటం ద్వారా వేస్ట్ పిక్కర్ల పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడతాయి.

**అందుకోసం కాల్ చేయవలసిన నంబర్లు:**

**728888 3441, 949392 9111 కి కాల్ చేయండి.**

**మేము మీ ఇంటికి వచ్చి మీరిచ్చే వస్తువులను సేకరిస్తాము.**

## ఆటపాటలతో పాటు విజ్ఞానాన్ని పొందాలి



**బాలల విజ్ఞాన కేంద్రం అనేది పిల్లలకు విజ్ఞానాన్ని పరిచయం చేయడానికి ఒక అద్భుతమైన వేదికని, ఈ కేంద్రంలో విద్యతో పాటు మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని డాక్టర్ శిరీష అన్నారు.** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని రోశయ్య కాలనీలో బాలల విజ్ఞాన కేంద్రంను మరియమ్మ పేట యుపిహెచ్‌సి ఆరోగ్య అధికారి డా॥ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసు నుంచే పెద్ద లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. పేదలు నివసించే ప్రాంతంలో డిబిఆర్‌సి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్ అధ్యక్షత వహించారు. ముందుగా కాలనీ పెద్దలు జానీ భాష, సురేష్, వంశీతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. **ఈ కార్యక్రమంలో క్రిడ్స్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ దేవరపల్లి డేవిడ్ రాజు, ట్యూషన్ సెంటర్ ఉపాధ్యాయురాలు వైష్ణవి తదితర పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.** ■

# ఆర్థిక అక్షరాశ్యతతోనే అభివృద్ధి సాధ్యం




**గుంటూరు మరియు పల్నాడు జిల్లాలో నివాసం ఉంటున్న బేడబుదగ జంగాల వారికి ఆర్థిక అక్షరాశ్యత గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది. ప్రధానంగా కోటప్పకొండ, పేరేచర్ల, పత్తిపాడు, ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించి సుమారు 300 కుటుంబాలకు  ఆర్థిక అక్షరాశ్యతపై అవగాహన కల్పించారు.**

నరసరావుపేటలోని యక్కలవారిపాలెం నందు నివసిస్తున్న వారికి ఆర్ధిక అక్షరాశ్యతపై అవగాహన సదస్సు నిర్వహించగా రిసోర్స్ పర్సన్ ప్రభావతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోటప్పకొండలోని కోటక్ మహీంద్రా బ్యాంకు సీనియర్ మేనేజర్ ఆత్మకూరి శ్రీధరరావు పొదుపుప్రయోజనాలు, సైబర్ నేరాలపై అవగాహన కలుగచేశారు. ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పుడు దళారులను సంప్రదించవద్దన్నారు. రిసోర్స్ పర్సన్ గౌస్ మస్తాన్‌వలి మాట్లాడుతూ స్వయం ఉపాధి మరియు వ్యాపారస్తులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు పథకాల ను వివరిస్తూ వాటి ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలు, శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా స్వయం సహాయక సంఘాలు మరియు బీమా పథకాల లో చేరాలని కోరారు. డిబిఆర్‌సి నరసరావుపేట సిటీకో-ఆర్డినేటర్ వేణు లాభాపేక్ష లేని సంస్థలు, ఎన్జీవోలు మరియు ప్రభుత్వ సంస్థలు సామర్థ్యాలు గురించి తెలుసుకోవడం వల్ల ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. ■

# మహిళల సాధికారతతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

**సంచార జాతుల మహిళలకు స్వీడిష్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారి సహకారంతో చీరలు మరియు ఫాన్సీ ఐటమ్స్ అందించడం ద్వారా  అవి అమ్ముకుని వచ్చిన డబ్బులతో వారు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారనే లక్ష్యంతో డిబిఆర్‌సి గుంటూరు మరియు పల్నాడు జిల్లాల్లోని ప్రత్తిపాడు, పేరేచర్ల, పెద్దపలకలూరు మరియు కోటప్పకొండ లోని కొంత మందిని గుర్తించి వారికి ఆసక్తి ఉన్న వ్యాపారానికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని ఒక్కొక్కరికి రూ.9000 చొప్పున సుమారు 20 మందికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమ ముఖ్య ధ్యేయం అణగారిన ప్రజలను అభివృద్ధి వైపు పయనించేలా చేయడం.**

గుంటూరు జిల్లా పత్తిపాడులో ఏర్పాటు చేసిన చీరలు మరియు ఫాన్సీ ఐటమ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసీల్దార్ జి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ మహిళల సాధికారతతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్కరికి సుమారు రూ.9000 విలువ చేసే వస్తువులను పంపిణీ చేశారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ చిన్న చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని



అన్నారు. సాధారణంగా సంచార జాతులవారు జీవనాధారం కోసం వివిధ ప్రాంతాలకు వెళ్తూఉంటారని, అందువల్ల వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి సరైన సమాచారం అందక వాటిని పొందలేకపోతుంటారని, అలాకాకుండా ఒకే ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడం వల్ల సరైన సమాచారం పొంది అవసరమైన ఇంటి స్థలము, ఇళ్ళ, పిల్లలకు విద్య, అమ్మ ఒడి మరియు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి, ఉపాధి పథకాలు పొందడానికి అవకాశం ఉంటుందని తద్వారా మహిళాభివృద్ధి సాధ్యమౌతుందని అన్నారు. డిబిఆర్‌సి రీజనల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ, ప్రతి ఒక్క మహిళా అభివృద్ధే ధ్యేయంగా డిబిఆర్‌సి పనిచేస్తుందని, అందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. డిబిఆర్‌సి గుంటూరు ఏరియా కో-ఆర్డినటేర్ కూరపాటి నిర్మల అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. సాహితి మోహన్, ఎంపిటిసి వెంకటేశ్వర రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ బేబీరాణి తదితరులు పాల్గొన్నారు. ■




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులను ప్రకాశం జిల్లా, దర్శి కృషి విజ్ఞాన కేంద్ర సందర్శనకు తీసుకువెళ్ళడం జరిగింది. వారికి సేంద్రీయ పద్ధతిలో సుస్థిర వ్యవసాయంపై, ఎరువుల తయారీ, పంట మార్పిడి గురించి శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్లు గుంటూరి నాగమణి, వెంకట్రావు మరియు రైతులు పాల్గొన్నారు.




**ఆధునిక వ్యవసాయ, సాంకేతికలపై అవగాహన కోసం** ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం లో ఏర్పాటు చేయబడిన “అగ్రిటెక్–2023” సందర్శనకు డిబిఆర్సి ఆధ్వర్యంలో బయలుదేరిన ఎస్సీ, ఎస్టీ రైతుల బృందంతో డిబిఆర్సి డైరక్టర్ అల్లడి దేవకుమార్, రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, సిటి కోఆర్డినేటర్ పి. వేణు, రైతులు తదితరులు



నరసరావుపేటలో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు మూడు చక్రాల బల్లబండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ టి.శివశంకర్, ఐ.ఎ.ఎస్., మరియు ఇతర జిల్లా అధికారులు




డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల విజ్ఞాన కేంద్రాల్లో విద్యనభ్యశిస్తున్న బాల బాలికలు విజయవాడలోని సామాజిక న్యాయ మహాశిల్పం డా॥ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహ సందర్శన

DBRC
Dalit Bahujan Resource Centre

# దళిత బహుజన రిసోర్స్ సెంటర్

నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుకప్రక్క, హోసన్న మినిస్ట్రీస్ దగ్గర, గోరంట్ల, అమరావతి రోడ్,
గుంటూరు-522 034. ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్: apdbrc@gmail.com